www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 70   శనివారం, డిసెంబర్ 06, 2025 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## భారత్,రష్యాల శాంతిమార్గం



- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. మిగతా2లో...

## భారత్‌తో బంధం మరింత బలోపేతం



2లో

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

## రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ



**న్యూఢిల్లీ:డిసెంబర్ 5 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ కీలక ప్రకటన చేసింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 5.5 శాతం నుంచి 5.25 శాతానికి రెపో రేటు తగ్గించారు. మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. రెపో రేటు తగ్గింపు అంశాన్ని ఆయన ఇవాళ ప్రకటించారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. మరింత చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. జూన్‌లో జరిగిన ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించారు.

## రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా
# ఢిల్లీ వెళతా...

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా...
- నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,డిసెంబర్ 5 :** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో మిగతా2లో...

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు
# మా లక్ష్యం




- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 5 :** తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ



**హైదరాబాద్,డిసెంబర్ 5 :** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల మిగతా2లో...



## కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

### పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** ఇండిగో విమానాల సర్వీసుల రద్దు వ్యవహారం కొలిక్కి వస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా రద్దయిన సర్వీసులు క్లియర్ మిగతా2లో...

## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

### - గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



2లో




## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

**గజ్వేల్,డిసెంబర్ 5 :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మిగతా2లో...

## సాయి ఈశ్వర్ మరణానాకి
# ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 5 :** సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్య తని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని మిగతా2లో...

# భారత్,రష్యాల శాంతిమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** టెర్రరిజా నికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అం శాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరం తరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడు తుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగు తున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరి కా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురై తున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవా దంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్టాల్లో్ నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

## గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత

**హైదరాబాద్,డిసెంబర్ 5 :** ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷-ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్ ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు..

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని వెల్లడించారు. నేటి నుంచి ఎయిర్‌పోర్టుల్లో సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రద్దీ లేదా వేచి ఉండే పరిస్థితి ఉండదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మొదలుపెట్టగలిగే అన్ని కార్యకలాపాలను ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడం తమ తక్షణ కర్తవ్యమని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.్÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

**అమరావతి,డిసెంబర్ 5 :** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచా యతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు.

# కటంగూరి రవీంద్ర రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న బంగ్లాపల్లి గ్రామ ప్రజలు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 05(పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని బంగ్లాపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కటంగూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచారు. ఈ క్రమంలో రవీందర్ రెడ్డి బంగ్లాపల్లి గ్రామంలో వాడ వాడలా తిరుగుతూ..ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మచ్చలేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన కటంగూరి రవీందర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 1984లో బత్తిని భూమయ్య గౌడ్ నేత ృత్వంలో టిడిపిలో చేరిన కటంగూరి రవీందర్ రెడ్డి 1986లో ఉమ్మడి గుడి పహాడ్ సర్పంచ్ గా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా పనిచేసి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అలాగే గుడి పహాడ్ సొసైటీ కో–ఆపరేటివ్ అధ్యక్షుడిగా, డిబిఎం 18 ఎస్సారెస్పీ చైర్మన్ గా పనిచేసి, రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా విశేష కృషి చేశారు. 1987లో టిడిపి మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మండలంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ..మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు తనదైన శైలిలో పనిచేశారు. కాగా ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో బంగ్లాపల్లి గ్రామాన్ని జనరల్ కు కేటాయించడంతో..రవీందర్ రెడ్డి అయితేనే గ్రామం మరింత అభివ ృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు ఆయనపై ఒత్తిడి పెంచడంతో..ప్రజల కోరిక మేరకు ఆయన సర్పంచ్ బరిలో నిలిచినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రజల మనసును గెలుచుకున్న రవీందర్ రెడ్డి గెలుపు సునాయాసమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో గాయపడ్డ రైతుకు 108 సేవలు..



**రేగొండ,డిసెంబర్5(పీపుల్స్ న్యూస్)**వ్యవసాయ భావి వద్ద ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్తో గాయపడ్డ రైతుకు108 సిబ్బంది అత్యవసర సేవలు అందించి ఆస్పత్రిలో చేర్పించడం ప్రాణాపాయం తప్పిందని అంబులెన్స్ వాహన ఇబ్బంది తెలిపారు. సంఘటన వివరాలు కోల్ కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన సుంకరి కుమారస్వామి( 54) అను రైతు వ్యవసాయ భావి వద్ద పనులు చేసుకుంటుండగా అందులో భాగంగా కరెంట్ అవసరం ఉండి ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లడం వలన షాకు పగిలి ప్రమాదంతో రైతు తీవ్రంగా గాయాలు కావడంతో పాటు ఎడమ చేయి పూర్తిగా కాలిపోయిందని,శరీర భాగాలకు గాయాలు తగిలి ప్రమాద బారిన ఉండడంతో సమాచారం అందుకున్న రేగొండ మండల 108 అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి అంబులెన్స్ సిబ్బంది దేవేందర్, రవిలు సకాలంలో తరలించి చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారని, రైతు కుటుంబ సభ్యులు ప్రజలు 108 సిబ్బందిని అభినందించారు.

# విజ్జయ్య పల్లె గ్రామ ఉప సర్పంచ్ గా మేకల సాంబయ్య.


**బందోబస్తు పర్యవేక్షించిన ఎస్సై దివ్య.**



**రేగొండ,డిసెంబర్ 5(పీపుల్స్ న్యూస్):** మొదటి విడత సాధారణ ఎన్నికల నేపథ్యంలో గోరి కొత్తపల్లి మండలం విజ్జయ్యపల్లె గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా జక్కుల మానస సాంబయ్య ఏకగ్రీవం కావడంతో శుక్రవారం ఉపసర్పంచి ఎన్నికల నిర్వహణ చేపట్టారు.విజ్జయ్య పల్లె గ్రామంలో ఎనిమిది వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవం కావడంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ చేపట్టగా గోరి కొత్తపల్లి ఎస్సై సాకపురం దివ్య పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. ఎనిమిది వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికగాక వారి అభిప్రాయం మేరకు పోలీసు ఎన్నికల పర్యవేక్షణలో వారి అభిప్రాయాలను సేకరించగా మేకల సాంబయ్య కు ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో విజ్జయ్యపల్లె గ్రామ సర్పంచి వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా ఏలాంటి గొడవలు ఘర్షణలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎస్సై దివ్య, సెకండ్ ఎస్సై షాఖాన్ తో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన మానస సాంబయ్య, ఏవో సారయ్య పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

# గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం..!!

**జాడి లోకేష్.**
**సమర్థవంతమైన పాలన పొట్యాల గ్రామానికి అందిస్తా.**





**గోదావరిఖని డిసెంబర్ 05 పీపుల్స్ న్యూస్):** పొట్యాల గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి జాడి లోకేష్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు.గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రతి కుటుంబం అభివృద్ధే అసలు ధ్యేయంలోకేష్ మాట్లాడుతూ"పొట్యాల గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు.యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలుఉపాధి నైపుణ్య శిక్షణలు అందచేయనున్న లోకేష్ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు,రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తారని నమ్మకం "సేవే నా రాజకీయానికి పునాది" లోకేష్ "నన్ను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీద కాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా" అని లోకేష్ ప్రజల్ని కోరారు.

# సర్పంచ్ అభ్యర్థి పై హైకోర్టులో పిటిషన్...?

**అధికారులకు నోటీసులు జారీ అయినట్లు సమాచారం..**
**స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతోనే హైకోర్టును ఆశ్రయించిన మధుకర్..**



IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
(Special Original Jurisdiction)

W.P. No. OF 2025

Between:-

Veeraboina Madhukar S/o Veeraboina Mallaiah
Aged about 37 years, Occ: Agriculture and
Contesting candidate Sarpanch of Yellareddypalli
Grampanchayath, Venkatapur Mandal, Mulugu district
Telangana-506352 ...Petitioner

AND

1. The State of Telangana, Rep. by its Principal Secretary, Panchayatraj & Rural Development Department, Secretariat Buildings, Hyderabad.
2. District Collector, Mulugu District, Mulugu
3. District Panchayath Officer, Mulugu District, Mulugu
4. The Returning officer,/ Mandal Development Officer, Venkatapur Mandal, Mulugu district.
5. The Revenue Divisional Officer, Mulugu division, Muklugu District, Telangana State.
6. Telanagan State Election Commission 1st Floor DTCP building Opp. PTI Building, AC guards Hyderabad, Telangana
7. Bashaboini Poshalu S/o Mallaiah Aged about 43 years, Occ: Agriculture R/o Yellareddypalli Grampanchayath, Venkatapur Mandal, Mulugu district ..Respondents

**ములుగు జిల్లా ప్రతినిధి (వెంకటాపూర్) డిసెంబర్ 5 (పీపుల్స్ న్యూస్ )** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన పోషాలు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. అయితే పోషాలు కు పదికి పైగా కేసులు ఉన్నప్పటికి తనపై ఎలాంటి కేసులు లేవని నామినేషన్ పత్రం లోని సెల్ఫ్ డిక్లరేషన్ లో నింపాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ ముందుగా స్థానిక ఆర్వోతోపాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా పోషాలుపై ఉన్న కేసుల వివరాలతో ఉన్న ఎఫైర్ కాపీలను సైతం అధికారులకు అందజేశాడు. అయినప్పటికీ ఆర్వోతోపాటు స్థానిక ఎన్నికల అధికారులు నిర్లక్ష్యంగా వివరించడంతో మధుకర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ తో పాటు ములుగు జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారి కి,ములుగు ఆర్డీఓ కు, వెంకటాపూర్ ఎంపీడీవో కు, ఆర్వోకు హైకోర్టు నుంచి నోటీసులు జారీ అయినట్లు సమాచారం. స్థానికంగా ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడం మూలంగానే తాను హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ తెలిపారు.

# జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల ఏర్పాటు.**
**పరీక్ష రాయనున్న 515 మంది విద్యార్థులు.**
**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్. జి**



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లాలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలలో 515 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్ లో జవహర్ నవోదయ విద్యాలయ అధికారులు, సంబంధిత అధికారులతో పరీక్ష ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి మాట్లాడుతూ మామునూరు జవహర్ నవోదయ విద్యాలయ వరంగల్ జిల్లాలో 2026–27 విద్యా సంవత్సరం లో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకుతేదీ 13.12.2025 ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు.ములుగు జిల్లాలో ప్రవేశ పరీక్ష కోసం ఏటూరు నాగారం లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 162 మంది విద్యార్థులు ములుగు బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో 192 మంది విద్యార్థులు ,ములుగు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 161 మంది విద్యార్థులు ,మొత్తం మూడు పరీక్షా కేంద్రాలలో 515 విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు www.navodaya.gov.in వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు విద్యాలయ హెల్ప్ లైన్ నెంబర్ 9110782213 కి ఫోన్ చేసి తమ వివరాలు తెలిపి హాల్ టికెట్ ను పొందవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 గంటలదనుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, ఎమర్జెన్సీ సర్వీస్, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఇంచార్జి లక్ష్మ రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు సలీం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచిగా ఏకగ్రీవం చేసిన గ్రామ అభివృద్ధికి పాటుపడతా..

**బాలయ్య పల్లె ఏకగ్రీవ సర్పంచ్ తొట్ల తిరుపతి యాదవ్.**



**రేగొండ,డిసెంబర్5(పీపుల్స్ న్యూస్):**నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన బాలయ్యపల్లె గ్రామాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచి తొట్ల తిరుపతి యాదవ్ గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. నూతన గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా ఏర్పడిన బాలయ్య పల్లె మొట్టమొదటి సర్పంచిగా విద్యార్థి యువకుడు తొట్ల తిరుపతి యాదవ్ పదవి లేకుండానే గ్రామ అభివృద్ధికి గతంలో పాటుపడడంతో గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తిరుపతి యాదవ్ ను మొట్టమొదటి సర్పంచిగా ఎన్నుకున్నారు. మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో 11న జరిగే గ్రామ వార్డులు సైతం ఏకగ్రం కావడంతో శుక్రవారం ఎన్నికల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక వార్డు సభ్యుల అభిప్రాయంతో ఉపసర్పంచి ఎన్నికకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవమైన సర్పంచ్ తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఉపసర్పంచి ఎన్నిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ..అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా మండలంలోని బాలయ్య పల్లె గ్రామంలో అంతర్గత సమస్యల పరిష్కార మార్గం కృషి చేయడంతో పాటు, ప్రజలు తనను నమ్మకంతో ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ తోట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. గతంలో మా గ్రామానికి నేను చేసిన పనులను చూసి నన్ను ఎన్నుకున్నారని, గ్రామాల అభివృద్ధి మార్పు కోసం కృషి చేస్తానని, రాజకీయాల్లో నిస్వార్థంగా యువత ముందుకు వచ్చి గ్రామానికి తమ వంతు సేవలు చేయాలని సంకల్పం ఉంటే ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారని తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సంకల్పంతోనే నన్ను సర్పంచ్ చేశారని గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా నియమించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సత్తన్న నాయకత్వంలో నా గ్రామానికి సేవ చేయడానికి మంచి అవకాశం కల్పించారని కోరారు. బాలయ్యపల్లె గ్రామ ప్రజలకు నాపై ఉన్న నమ్మకాన్ని నిలుపుకుంటానని సర్పంచ్ తిరుపతి యాదవ్ తెలియజేశారు.

# గ్రామాభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తాను

**లక్ష్మీదేవిపేట గ్రామ 6వ వార్డు సభ్యునిగా ఆశీర్వదించండి..**
**అంతటి రాము.**



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 6 వ వార్డు స్థానిక అభ్యర్థి అంతటి రాము ఎన్నికల బరిలో నిలిచారు.వివరాల్లోకి వెళ్తే, లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన అంతటి రాము స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ 6వ వార్డు అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ల కౌంటర్లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా అభ్యర్థి మాట్లాడు తూ... గ్రామ పంచాయతీలో,గతంలో ఎన్నికలలో గెలిచి గ్రామా భివృద్ధికి తోడ్పడ్డామనీ గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను సమన్వయంతో కలుపుకొని గ్రామాభివృద్ధికి శాయశక్తుల కృషి చేశామనీ,గ్రామ ప్రజలు ఈసారి కూడా తమకు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఎంతోమంది కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయ్యామని ఈ సందర్భంగా రాము తెలిపారు.ఈ సారి ఐనా ఉప సర్పంచ్ ఎన్నికై మరింత సేవ చేయడానికి మరోసారి ఎన్నికల ద్వారా ప్రజల ముందుకు వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నామినేషన్ వేయడానికి గ్రామ ప్రజలందరూ తమకు ధైర్యాన్నిచ్చి తోడుగా వచ్చిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా కోరారు.

# పెరిక సంఘం అధ్యక్షునిగా పోతరాజు అంజయ్య..!!



**రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నిక...!**

**గోదావరిఖని డిసెంబర్ 5 (పీపుల్స్ న్యూస్):** స్థానిక గోదావరిఖని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నేడు పెరుక సంఘం సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది...రామగుండం కార్పొరేషన్ పరిధిలో పెరుక సంఘం నూతన కమిటీ ని విజయవంతంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు...రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షులుగా పోతరాజు అంజయ్య,ఉపాధ్యక్షులుగా మీస రఘురామ్,బొల్లా చంద్రశేఖర్,కోట రాజు,ముద్దాసాని తిరుపతి మరియు ప్రధాన కార్యదర్శి గా మార్తా రాజేశం,కోశాధికారిగా కందుల సత్యనారాయణ,జాయింట్ సెక్రెటరీలు గా గొపతి కనకరాజు,ఎంబడి కొమురయ్య లను ఎన్నుకోవడం జరిగింది..పేరుక సంఘం అభివృద్ధికి, సభ్యుల ఐక్యతకూ, సమాజ సేవకూ కట్టుబడి పనిచేసే విధంగా ఈ కొత్త కమిటీ ఏర్పాటైంది...ఈ కార్యక్రమంలో పెరుక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు కందుల సంధ్యారాణి, బండి చంద్రమౌళి, బోడకుంట చొక్కయ్య, అచ్చ వేణు, లగిశెట్టి చంద్రమౌళి, దుండే మల్లేశం, కనుగంటి శ్రీనివాస్, మీస శ్రీనివాస్, మద్ది కుమార్, పెట్టేం రాములు, ఆకుల సత్యనారాయణ, మీస వికాస్, నరేందర్, బేర ఈశ్వరయ్య మరియు అనేక మంది కుల బంధువులు పాల్గొన్నారు.

# మద్దిరాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!!

**సర్పంచ్ అభ్యర్థి ముక్కెర రాజ మొగిలి.**
**మద్దిరాల గ్రామ అభ్యర్థికి అహర్నిశలు కృషి చేస్తా...!!!**



**గోదావరిఖని డిసెంబర్ 05 (పీపుల్స్ న్యూస్):** గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమం తన ఏకైక లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి ముక్కెర రాజమౌళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ. ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే తన ధ్యేయమని అన్నారు.గ్రామ అభివృద్ధి మాటల్లో కాదు%ొ% పనుల్లో కనబడాలి. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాను. ప్రతి ఇంటి సమస్య నా సమస్యనే భావించి పగలు-రాత్రులు పనిచేస్తాను. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల కోసం స్వయం-సహాయక ప్రణాళికలు, రైతుల కోసం మెరుగైన సదుపాయాలు తీసుకొస్తాను" అని పేర్కొన్నారు.అభ్యర్థిగా నిలబడటం సేవా పరమార్థంతోనేనని, గ్రామ ప్రజల నమ్మకానికి తగినట్లుగా అహర్నిశలు శ్రమిస్తానని రాజమౌళి హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో జరిగే ప్రతి కార్యకలాపంలో పారదర్శకతను పాటిస్తూ, ప్రజలతో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప దేవస్థానం 8వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతల దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ చింతల లక్ష్మీ దేవేందర్, కొంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఆలయ కమిటీ సభ్యులు గంగల వెంకటేష్, సభ్యులు సతీష్, రఘు, రాకేష్, ధర్మ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కట్ట మైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపు..



**కూకట్ పల్లి, డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం ఆదివారం శ్రీ సాయి క్రికెట్ క్లబ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయినగర్, బాలానగర్ లో ఘనంగా ప్రారంభమైంది. ఆషాఢ మాసం చివరి వారంలో శ్రీ కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించడం దానిని కుటుంబ సభ్యులు, భక్తులు ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా దాసరి అనీష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆదివారం సాయంత్రం ధూప నైవేద్యాలు మధ్య అమ్మవారికి బోట్లు, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేసన రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, భరత్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, అఖిల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, దాండు సాయి కిరణ్ మిత్రబృందం పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతపై పుకార్లను నమ్మవద్దు: డి.ఎస్.పి (వెల్ఫేర్) కె.శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** పోలీసులకు ఇక నుంచి ఆరోగ్య భద్రత కేవలం నిమ్స్ ఆసుపత్రిలోనే అని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను పట్టించుకోవద్దని వెల్ఫేర్ డి.ఎస్.పి కె .శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య భద్రత చికిత్సలు యధావిధిగా కొనసాగుతున్నవి. అదనంగా ఎక్కువ ఖర్చుతో కూడిన దీర్ఘకాలిక చికిత్సలు నిమ్స్ ఆసుపత్రి లో చేయించుకుంటే పూర్తి మొత్తాన్ని ఆరోగ్య భద్రత నుండి చెల్లించడం జరుగుతుంది. పోలీస్ అధికారులు వైద్య సేవలు నిమిత్తము కార్పొరేట్ ఆసుపత్రి కి వెళితే రూ 5 నుంచి 7.5 లక్షల వరకు చికిత్స పొందవచ్చునని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అయితే లక్ష నుంచి రెండు లక్షలు వరకు చికిత్స తీసుకోవచ్చు...ఇది ఒక ఏడాది లో ఎన్ని సార్లు అయిన పొందవచ్చు. అంత మొత్తం కన్నా ఎక్కువ ఖర్చు అయ్యే చికిత్సలు నిమ్స్ హాస్పిటల్ లో మొత్తము చికిత్స ఉచితంగా ఆరోగ్య భద్రత ఖర్చుపై పొందవచ్చునని తెలిపారు. ఇప్పుడు ప్రయివేట్ హాస్పిటల్ లలో వెళితే ఏయిల్మెంట్స్ కవరేజ్ లో లేవో వాటికి కూడా నిమ్స్ లో చికిత్స చేయబడుతాయని తెలిపారు.

# బాబ్రీ మస్జిద్ ధ్వంస (బ్లాక్ డే)' నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు..

**శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకే వాహనతనిఖీలు**
**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**







**గోదావరిఖని డిసెంబర్ 5 (పీపుల్స్ న్యూస్):** బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లు ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్ 5 ఇంక్లైన్, అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ, సిబ్బంది తో ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. ప్రదేశంలోని ప్రధాన జంక్షన్లు, కాలనీలు, మసీదులు, ముఖ్య మైన ప్రాంతాలు చుట్టుపక్కల కఠిన నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది అని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు తెలిపారు.ఈ వాహన తనిఖీ లలో ఎస్ ఐ లు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసుల నాకా బంధీ, రూ. లక్షకు పైగా చలాన్లు వసూలు

**19 వాహనాలు సీజ్**







**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నాకా బంధీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాత గుడి ప్రాంతాలలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు నాకాబందీ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా 60 మందికి పైగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లతో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో బాలానగర్ పోలీసులు మొత్తం 643 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 79 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ల రూపంలో రూ. 1,04,095/- వసూలు చేసినట్లు సీఐ నరసింహ రాజు తెలిపారు. తనిఖీ చేసిన వాహనాల్లో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అంతేకాక, సరైన పత్రాలు లేని 19 వాహనాలను జప్తు చేసినట్లు సీఐ వెల్లడించారు అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు విధిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన యజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేట్లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బందోబస్తు విషయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం

**గ్లోబల్ సమ్మిట్ భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన డిజిపి బి.శివధర్ రెడ్డి.**







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** బందోబస్తు విషయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారులు సమన్వయంతో పని చేయాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి అధికారులకు సూచించారు.రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అడిషనల్ డిజిపిలు మహేష్ ఎం భగవత్, డీవీస్ చౌహాన్, అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్ సింగ్ మాన్, టిజిఐఐసి ఎండి శశాంక్, ఐ జి పి (పి %ఆ% ఎల్) ఎం. రమేష్ లతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రకాల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సుమారు 3 వేల మంది జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు గ్లోబల్ సమ్మిట్ కు రానున్నారని తెలిపారు. ఆహ్వానితులకు మాత్రమే డిసెంబర్ 8, 9 తేదీలలో అనుమతి ఉంటుందని గుర్తు చేశారు. ఆ తర్వాత నాలుగు రోజు లు మాత్రం సాధారణ ప్రజలకు కూడా అనుమతి ఉంటుందని అన్నారు. విఐపి ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుందని గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని సెంట్రల్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. రేపు సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తవుతాయని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తునందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.గ్లోబల్ సమ్మిట్ కి కావాల్సిన సదు పాయాలపై, బారికేడ్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్లవంటి మౌలిక సదుపాయాల గురించి అధికారులతో చర్చించామని పేర్కొన్నారు .ట్రాఫిక్ క్రమబద్దీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నామని వివరించారు. రహదారుల మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్ పనిచేస్తారన్నారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు జరగకుండా ఆయా మార్గాల ను పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, సాధారణ ప్రజలు, ఇతర వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాలలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోంది

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు , డిసెంబర్ 05, (పీపుల్స్ న్యూస్ ) :** ఆసుపత్రిలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ కి చెందిన ముంతాజ్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జీఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే జీఎంఆర్ శుక్రవారం పటాన్ చెరు లోని తన కార్యాలయంలో ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు విక్షిత, ఇమ్రాన్, సాయినాథ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

# పళనిలో తెలుగు భక్తుడిపై దాడి అయ్యప్పల ధర్నా



**హైదరాబాద్:** శబరిమల యాత్రలోభాగంగా తమిళనాడులోని పళని సుబ్రమణ్య స్వామి దర్శనానికి వెళ్లిన ఓ తెలుగు భక్తుడిపై దాడి ఉద్రిక్తతకు దారితీసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ అయ్యప్ప స్వాములు ధర్నాకు దిగారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం శబరిమల దర్శనానికి వెళ్తున్నది. ఈక్రమంలో మార్గమధ్యంలో పళనిలోని సుబ్రమణ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఓ భక్తుడు సమీప దుకాణంలో వాటర్ బాటిల్, కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేయడానికి వెళ్లారు. అయితే ఎంఆర్‌పీ () రూ.30గా ఉండగా.. దుకాణదారుడు రూ.40 డిమాండ్ చేశాడు. అదేంటని నిలదీయగా.. తమిళంలో తిట్టడం మొదలుపెట్టాడు. గాజు సీసాతో అయ్యప్ప భక్తుడిపై దాడి చేశాడు. దీంతో బాధితుడి తలకు తీవ్ర రక్తగాయమైంది.అంతటితో ఆగకుండా మెడలో దండ తెంపివేశాడు. విషయం తెలుసుకున్న తోటి అయ్యప్ప భక్తులు ఒక్కొక్కరుగా ఘటనాస్థలికి చేరుకున్నారు. దాడికిపాల్పడిన దుకాణదారుడిని నిలదీశారు. ఈ క్రమంలో స్థానికులు ఆ వ్యాపారికి అండగా నిలిచి, అయ్యప్పలతో వాగ్వాదానికి దిగారు. ఆ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరూ స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్దిచేప్పే ప్రయత్నం చేశారు. అయినా తెలుగు భక్తులు వెనక్కి తగ్గకపోవడంతో చెదరగొట్టేందుకు యత్నించారు. అయితే క్రమంగా అయ్యప్పల సంఖ్య పెరిగిపోతుండటంతో నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

# యువతిపై రౌడీ షీటర్ అత్యాచారం



**ఏలూరు జిల్లా, డిసెంబర్ 05:** నగరంలో అర్ధరాత్రివేళ అమానుషం జరిగింది. ఓ యువతిపై ఇద్దరు రౌడీ షీటర్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలుస్తోంది. అయితే.. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో హడావుడిగా కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన అసలు వివరాలివీ..ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఓ యువతి ఏలూరులో తన స్నేహితురాలి వద్ద ఉంటోంది. ఈ నెల 2న అర్ధరాత్రి వేళ.. ఇద్దరు రౌడీ షీటర్లు మద్యం సేవించి వారి ఇంటికి వెళ్లారు. తలుపులు, కిటీకీలు బాదుతూ ఇబ్బందులకు గురిచేశారు. ఇంతలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన యువతి తలుపులు తీయగా.. ఆమెను కొట్టుకుంటూ సమీపంలోని సచివాలయ భవనంలోకి ఈడ్చుకెళ్లాడో రౌడీషీటర్. అనంతరం లైంగికంగా వేధించి అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి అక్కడ్నుంచి వెళ్లిపోయారా రౌడీ షీటర్లు. ఆ తర్వాత మళ్లీ కాసేపటికే వచ్చి ఇద్దరు యువతులనూ ఇష్టానుసారంగా బెల్టుతో కొట్టి బెదిరించారు.ఈ ఘటనపై బాధిత యువతులిద్దరూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే.. అక్కడి సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇంతలో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో.. కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాధిత యువతిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నట్లు సమాచారం.

# నిబంధనలకు 'నీళ్లు నీటి నాణ్యత గాలికి



**కాకినాడ, డిసెంబర్ 05:** స్వఛమైన నీటినే తాగాలి. దీనికి తగినట్టే ప్రస్తుతం జనం మినరల్ బాటపట్టారు. ఎంత ఖరీదైనా సరే.. ఆ నీటినే కొనుక్కుని మరీ తాగుతున్నారు. అయితే.. మనం తీసుకునే ఈ నీరు నాణ్యమైనదేనా? అనే ఆలోచన చాలా మందికి ఉండటం లేదు. ఆర్వో వాటర్ ప్లాంట్ అని కనిపిస్తే చాలు.. అక్కడి నుంచే నీటిని కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. మరోవైపు నీటి వ్యాపారం బాగుండటంతో వీధికొకటి చొప్పున మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా యి. కాకినాడ జిల్లాలో ఇటీవల కాలంలో తాగు నీటి శుద్ధి ప్లాంట్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. 20 లీటర్ల బాటిల్ నీటిని పట్టుకోవాలంటే రూ.10 నుంచి మొదలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు.కాకినాడ జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా విస్తరించాయి. వాస్తవానికి మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్రామ పంచాయతీ, పురపాలక సంస్థ నుంచి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుని విద్యుత్ శాఖ కనెక్షన్ పొందాలి. ట్రేడ్ లైసెన్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్(బీఐఎస్), ఆహార కల్తీ నిరోధక, భూగరజేల, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ, ఇవన్నీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జలనాణ్యతను పరిశీలించే పరికరాలు, రసాయనాలు, మైక్రో బయాలజిస్టు లేదా కెమిస్టులు ప్లాంటులో పనిచేయాలి. స్టీల్ డ్రమ్ములు, అంతర్గత పైప్‌లైన్, ఏసీలు ఉపయోగించాలి. యంత్రాలకు వాడే ఫిల్టర్‌లను నెలకోసారి శుభ్రం చేయాలి. ప్రతి రోజూ టీడీఎస్ పరికరం ద్వారా నీటి సాంద్రతను పరిశీలించి నమోదు చేయాలి. కానీ, ఇవన్నీ ఎక్కడా జరగడం లేదు. అనుమతులూ తీసుకోవడం లేదు.అన్ని అనుమతులతో ప్లాంట్ ఏర్పాటుకు దాదాపు రూ.50 లక్షలపైనే ఖర్చవుతుందని అంచనా. తూతూ మంత్రంగా ప్లాంట్లు ఏర్పాటు చేసి మినరల్ వాటర్ అంటూ ప్రజల ప్రాణాలతో జలగాటం ఆడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేమి ప్లాంట్లు నిర్వాహకులకు కలిసొస్తోంది. కొందరు ప్లాంట్ల నిర్వాహకులు వాటర్ క్యాన్లనూ సరిగా శుభ్రం చేయడం లేదు. మూడు నెలలు దాటితే ఆల్గలైన్ ఏర్పడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నా.. ఏళ్ల తరబడి పాతవాటినే వినియోగిస్తున్నారు. మూడు నెలలకోసారి మార్చాలనే నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. కాకినాడలో ఇటీవల పలు ఆర్వో ప్లాంట్లను నగర పాలక ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేశారు. నీటి శాంపిళ్లను సేకరించి విశాఖకు పంపించగా.. ప్లాంట్ల నిర్వహణ సరిగ్గా లేదని తేలింది.

# వారు మాతోనే ఉన్నారు మావోయిస్టుల సంచలన ప్రకటన

**విజయవాడ, డిసెంబరు5 :** మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు. మావోయిస్టు అగ్రనేత వికల్ప్ పేరుతో ఓ లేఖను (శుక్రవారం) విడుదల చేశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి తమతోనే ఉన్నారని స్పష్టం చేశారు. తాము పోలీసులకు లొంగిపోవడానికి ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదని క్లారిటీ ఇచ్చారు.మావోయిస్టు అగ్రనేత హిడ్మా సమాచారాన్ని దేవ్‌జీ చెప్పారనేది అవాస్తవమని తెలిపారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులే కారణమని మండిపడ్డారు. కోసాల్ అనే వ్యక్తి హిడ్మా హత్యకు ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. విజయవాడకు చెందిన కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ హిడ్మా హత్యకు కారకులని తెలిపారు. అక్టోబరు 27వ తేదీన చికిత్స కోసం కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు



వెళ్లారని మావోయిస్టు అగ్రనేత వికల్ప్ పేర్కొన్నారు. అనంతరం హిడ్మాను పోలీసులు పట్టుకుని ఎన్‌కౌంటర్ చేశారని ఆరోపించారు.కాగా, మావోయిస్టుల చర్యలను అడ్డుకునేందుకు కేంద్రప్రభుత్వం ఆపరే షన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. మావో యస్టుల చర్యలను భద్రత బలగాలు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భద్రత బలగా లకు, మావోయిస్టుల కు మధ్య ఆపరేషన్ జరుగు తోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని మారేడుమిల్లి లో భద్రత బలగాలు ఇటీవల మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌ను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది.

# సీసీఐ కేంద్రాల్లో నిలువు దోపిడీ

**గుంటూరు సిటీ,:** సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతు జేబుకు చిల్లు పడుతోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వాళ్లే అన్నదాతలతో ఆడుకుంటున్నారు. సాధారణంగా పరీక్షల్లో వందకు 35 మార్కులు వస్తే పిల్లలను టీచర్లు పాస్ చేస్తారు. అలానే రైతులు తీసుకొచ్చిన పత్తి బండి సీసీఐ కొనుగోలు కేంద్రంలోనికి వెళ్లాలంటే.. క్వింటాల్ కు రూ.20లు చెల్లిస్తేనే పాస్ చేస్తున్నారు. లేదంటే లోనికి పంపేది లేదని మంకుపట్టు పడుతున్నారు. ఇది అప్పటికి చిన్న దోపిడీలా కనిపించినా.. కొనుగోళ్లు పూర్తయ్యే సరికి రూ.కోట్లకు చేరుకుంటోంది. సాధారణంగా రైతులు తీసుకొచ్చిన పత్తి నిల్వలకు సంబంధించిన ప్రాథమిక సమాచారం నిర్ధారించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖది. ఈ పని చేసేందుకు ప్రతి సీసీఐ కేంద్రంలో మార్కెటింగ్ శాఖ సూపర్ వైజర్ ను నియమించింది. ఆయా మండలాల నుంచి వచ్చిన రైతుల వివరాలు సీఎం యాప్, కిసాన్ యాప్ లో సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయం సదరు సిబ్బంది పరిశీలిస్తారు. వారు పరిశీలించిన తర్వాతే మిగిలిన కొనుగోలు ప్రక్రియ ఆరంభం అవుతుంది.అదే అదునుగా.ఒకవేళ మార్కెటింగ్ శాఖ సిబ్బంది వివరాలు నిర్ధారించకపోతే సీసీఐ కేంద్రంలోకి ప్రవేశించే అవకాశం ఉండదు. రైతుల ఇటువంటి అవసరాన్ని ఆధారం చేసుకొని క్వింటాల్ కు రూ.20 ఇస్తే కానీ, పత్తి లోడ్ ను పాస్ చెయ్యమని సిబ్బంది తెగేసి చెబుతున్నట్లు పలువురు



రైతులు ఆరోపిస్తున్నారు. వే బ్రిడ్జి బరువు ఆధారంగా నగదు ముందే వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రతి రైతు కనీసం రూ.200 నుంచి రూ.400 వరకు చెల్లించి లోపలికి వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు. గతంలోనూ ఇదే వ్యవహారంపై దుమారం రేగింది. మార్కెటింగ్ సిబ్బంది చేస్తున్న వసూళ్ల దందాపై ఒక వ్యక్తి రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు.రూ.20 అంటే సామాన్యం కాదుసీసీఐ కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి క్వింటాల్ పత్తికి రూ.20 వసూలు చేస్తున్నారన్నది చిన్న విషయంగా తోచినా.. సీజన్ మొత్తంలో అది పెద్ద మొత్తంగానే కనిపిస్తుంది. ఉదాహరణకు గతేడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 9.50 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అప్పుడు కూడా క్వింటాల్ కు రూ.20 వసూలు చేసినట్లు పలువురు మార్కెటింగ్ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ లెక్కన గతేడాది సుమారుగా రూ.1.90 కోట్లు వసూలు చేసినట్లు స్పష్టం అవుతుంది. ఇలా వసూలు చేసే సొమ్ము ఆ శాఖలోని కీలకమైన వారి వద్దకు చేరుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల ఎన్ని ఫిర్యా దులు వచ్చినా అవి బుట్టదాఖలు అన్నట్లుగానే ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దిగుమతి కూలీ రెట్టింపుప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీసీఐ కేంద్రాల్లో దింపుడు కూలీ ధరలు అమాంతం పెంచేశారు. గతంలో ఉన్న ధర కంటే రెట్టింపు కావడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు చక్రాల ఆటోలో పత్తి తీసుకువస్తే దిగుమతి కూలీ రూ.1000 నుంచి రూ.1200 వరకు తీసుకుంటున్నారు, అదే ట్రాక్టర్ లో తీసుకువస్తే రూ.1500 కు తగ్గకుండా తీసుకుంటున్నారు. లారీలో అయితే ఒక్కో చోట ఒక్కో ధర వసూలు చేస్తున్నారు. దిగుమతి కూలీ వ్యవహారంలో ఒకే విధానం లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. చాలా సందర్భాల్లో ఈ విషయంలో గొడవలు కూడా జరుగుతున్నాయి.

# ఏపీలో విద్యా వ్యవస్థను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**పార్వతీపురం మన్యం జిల్లా, డిసెంబరు5 :** విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ శుక్రవారం) నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో పాల్గొని ప్రసంగించారు మంత్రి నారా లోకేశ్.ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని



చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకు వచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదం డ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనం విషయంలో ఎలాంటి చర్చకైనా సిద్ధం

**తిరుపతి, డిసెంబరు5 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని సవాల్ చేశారు. శ్రీవారి ఆలయంలో జరిగిన వ్యవహారంపై జగన్ ఎగతాళిగా ఎలా మాట్లాడుతారని ధ్వజమెత్తారు. మీ దేవుడు విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా.. అని ప్రశ్నించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని వెనుకేసుకురావడం జగన్‌కు తగదని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) తిరుపతి వేదికగా మీడియాతో మాట్లాడారు భానుప్రకాశ్ రెడ్డి.వేంకటేశ్వరస్వామితో తాము రాజకీయం చేయడం లేదని... వైసీపీ ప్రభుత్వంలోనే దేవుడును రాజకీ యంగా వాడుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి విచారణలో దర్యాప్తు జరుగుతోందని.. అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వామి



వారికి నిత్యం భక్తులు దర్శనం తర్వాత కానుకలు సమర్పిస్తారని తెలిపారు. పరకామణి గురించి జగన్ చులకనగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. శ్రీవారి ఖజానాలో దొంగతనం జరిగితే చిన్న చోరీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. హిందువుల మనసు గాయపడే విధంగా జగన్ మాట్లాడారని ఫైర్ అయ్యారు భానుప్రకాశ్ రెడ్డి.పరకామణి చోరీ తర్వాత జరిగిన పరిణామంలో జగన్‌కు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. ఇక నుంచి దొంగతనాలు చేసిన వారు కూడా ఆయన వద్దకు పోతే రాజీ చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రజా నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడుతారా అని ఫైర్ అయ్యారు. జగన్‌కు ఇందులో వాటా ఉండబట్టే రాజీ జరిగిందని అర్థమవుతోందని ఆరోపించారు. దేవుడును అడ్డం పెట్టుకునే రాజకీయాలు తాము చేయమని స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి గోపూజ చేస్తారని చెబుతున్నారని.. మరీ కల్తీ నెయ్యి వాడినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని అన్నారు. పోలీస్ అధికారులకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# శ్రీవారి హుండీ విషయంలో జగన్ క్షమాపణ చెప్పాలి

**నెల్లూరు, డిసెంబరు5 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఇవాళ(శుక్రవారం) నెల్లూరు వేదికగా మీడియాతో మాట్లాడారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు.టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు.శ్రీవారినే నిలువు దోపిడీ



చేశావు.'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరు' అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# 400 ఇండిగో విమానాలు రద్దు ఎయిర్‌పోర్టుల్లో ప్యాసింజర్ల పడిగాపులు కేంద్రంపై రాహుల్ విమర్శలు


**దిల్లీ :** దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో కొన్నిరోజులుగా తీవ్రమైన అంతరాయం ఏర్పడుతోంది. నాలుగు రోజులుగా కొనసాగుతున్న సంక్షోభం వల్ల దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దు అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని విమానాశ్రయాల్లో పరిస్థితి నియంత్రణలో లేకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడ చూసినా లగేజీ- ఆందోళనలో ప్రయాణికులుదిల్లీ విమానాశ్రయంలో వేలాది బ్యాగులు టెర్మినల్‌లో పేరుకుపోయాయి. 12-14 గంటల పాటు ప్రయాణికులు నీరు, భోజనం కూడా అందక తీవ్ర అసహనానికి గురయ్యారు. “12 గంటల నుంచి ఎదురు చూస్తున్నాం. ఒక్కసారి ఒక గంట, మరోసారి రెండు గంటలు అని చెబుతున్నారు. పెళ్లికి వెళ్లాలి, లగేజీ లేదు, సమాచారం లేదు. ఇది మానసిక యాతనే” అని ఒక ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.హైదరాబాద్, చెన్నై, గోవా విమానాశ్ర యాల్లో కూడా పరిస్థితి భిన్నంగా ఏం లేదు. అక్కడ కూడా కొందరు ప్రయాణికులు ఆగ్రహంతో అరుస్తూ, నినాదాలు చేస్తూ సిబ్బందిని ప్రశ్నిస్తూ కనిపించారు. కొంతమంది ఎయిర్‌లైన్స్ కౌంటర్లను చుట్టుముట్టి వివరాలు అడిగారు. గోవా ఎయిర్‌పోర్టులో పోలీసులు ప్రయాణికులను శాంతింపజేయాల్సి వచ్చింది. రాజకీయ నాయకులు ఇలా!ఇండిగో విమాన రద్దులు, ఆలస్యాల నేపథ్యంలో రాజకీయ నేతలు కూడా స్పందించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇది ప్రభుత్వపు మోనోపాలి మోడల్ ఫలితమని వ్యాఖ్యానించారు. న్యాయమైన పోటీ




లేకపోవడం వల్లనే ఇటువంటి గందరగోళం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాజ్యసభలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) ఎంపీ ప్రియాంకా చతుర్వేది నిబంధన 180 కింద నోటీసు ఇవ్వడంతో పాటు పౌర విమానయాన మంత్రిత్వశాఖ స్పందించాలని డిమాండ్ చేశారు. వేలాది ప్రయాణికుల భద్రత, సౌకర్యం ప్రమాదంలో పడటం అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు.వివిధ విమానాశ్రయాల్లో ఇండిగో శుక్రవారం నాడు 400కి పైగా విమానాలను రద్దు చేసింది. దిల్లీ విమానాశ్రయంలో బయలుదేరే, రాకపోకలతో సహా 220 కి పైగా విమానాలు రద్దు అయ్యాయి. ముంబయిలో 118 విమానాలు, బెంగళూరులో 100, హైదరాబాద్?లో 75, కోల్‌కతాలో 35, చెన్నైలో 26, గోవాలో 11 ఇండిగో విమానాలను రద్దు చేసింది. విశాఖపట్నం విమానాశ్రయంలో 49 డిపార్చర్లు, 43 అరైవల్స్ రద్దు కాగా, పుణె విమానాశ్రయం 16 అరైవల్స్, 16 డిపార్చర్లు రద్దు చేసినట్లు ప్రకటించింది. పుణెలో పార్కింగ్ బేలు ఇండిగో విమానాలతో నిండిపోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్ విమానాలకూ ఇబ్బంది ఎదురైంది. సంక్షోభానికి కారణాలు ఏమిటి?ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ () నూతన దశ అమలులో వచ్చిన మార్పులు, క్రూ ప్లానింగ్‌లో లోపాలు, శీతాకాలం కారణంగా ఆపరేషనల్ పరిమితులు, సిబ్బంది కొరత డీజీసీఏ సమీక్షలో ప్రధాన కారణాలుగా తేలాయి. ఈ నేపథ్యంలో ఇండిగో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ () నిబంధనల నుంచి ఎయిర్‌బస్ ఏ320 విమానాలకు మినహాయింపు కల్పించాలని డీజీసీఏను కోరింది. డీజీసీఏ ఇంకా నిర్ణయం ప్రకటించలేదు. ఇండిగో స్పందనవిమానాల ఆలస్యం, రద్దుపై ఇప్పటికే ఇండిగో సంస్థ స్పందించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరికి 10 నాటికి ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు. ఈనెల 8 నుంచి విమానాలను తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ అసౌకర్యానికి గానూ ప్రయాణికులకు ఎయిర్‌లైన్ క్షమాపణలు తెలియజేశారు.

# వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం

**న్యూ ఢిల్లీ :**భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్? పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్?కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్ బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. వికసిత్ భారత్?కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు.“ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్‌తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వృద్ధి చెందుతున్న భారత్‌కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్‌వర్క్‌కు అనుసంధానించాం. మీతో



సంతోషంగా ఒకటి పంచుకోవాలని కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది.’పుతిన్, రష్యా అధ్యక్షుడుద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాంఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని, రెండు దేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్షించారు. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నామని, వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తామని వివరించారు.“మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలి. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం. అంతర్జాతీయ ఉత్తర, దక్షిణ రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. భారత్‌లో అతిపెద్ద న్యూక్లియర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తాం. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నాం. వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తాం. పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల తయారీలో సహకారం అందిస్తాం. రష్యాలో భారతీయ భాషల చిత్రాలను ప్రోత్సహిస్తాం. అణువిద్యుత్ సహా పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకున్నాం. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య ఒప్పందాలు జరిగాయి.” అని పుతిన్? అన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లోకి బిహార్ సీఎం నీతీశ్

**బిహార్ :** ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’ చోటు సంపాదించారు. ఏకంగా 10సార్లు బిహార్ సీఎం కావడంతో ఆయనకు ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లో స్థానం లభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ బ్రిటన్ రాజధాని లండన్‌లోని ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’ సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి సీఎం నీతీశ్‌కు ఒక ప్రశంసా పత్రం అందింది. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా చారిత్రక రికార్డును సృష్టించారని తెలిపింది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1947 నుంచి 2025 వరకు ఒక రాష్ట్రానికి పదిసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన తొలి నేత నీతీశ్ కుమార్ అని ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ విజయం బిహార్‌తో పాటు యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడింది.నీతీశ్‌ది అత్యంత అరుదైన, విశేషమైన విజయం“నీతీశ్ కుమార్ రికార్డు భారత ప్రజాస్వామ్య స్థిరత్వం, ఆయన బలమైన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక. ఒక రాష్ట్రానికి పదిసార్లు సీఎం అయ్యే అవకాశం దక్కడం ఏ ప్రజాస్వామిక వ్యవస్థలోనైనా




అత్యంత అరుదైన, విశేషమైన విజయం. ఈ విజయం మరెంతో మందికి వ్యక్తిగత ప్రేరణ అందిస్తోంది. పరిపాలనా స్థిరత్వం, అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల నీతీశ్‌కు ఉన్న నిబద్ధతను బిహార్ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనా విధానాలు, దూరదృష్టిపై ప్రజలు నిస్సంకోచంగా ఆమోద ముద్ర వేస్తున్నారు. నీతీశ్‌ది ఒక ఆదర్శప్రాయమైన విజయం. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అందుకే నీతీశ్ కుమార్ పేరును అధికారికంగా ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లో చేర్చాం. ఆయనకు అధికారిక ధృవీకరణ పత్రం కూడా అందిస్తాం” అని ప్రశంసా పత్రంలో ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’ సంస్థ ప్రస్తావించింది.అంతర్జాతీయ స్థాయికి నీతీశ్ విజయం : సంజయ్ ఝా, జేడీయూ“నీతీశ్ కుమార్ పేరు ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’లోకి ఎక్కడం చాలా సంతోషాన్ని కలిగించే అంశం. నీతీశ్‌కు ఈ గౌరవం దక్కడం యావత్ బిహార్ రాష్ట్రానికి గర్వకారణం. అత్యధికంగా 10సార్లు బిహార్ సీఎం అయినందుకు నీతీశ్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. నిజంగానే ఇది అరుదైన విజయం. సీఎంగా ఇన్ని ఛాన్స్‌లు ఇప్పటిదాకా ఎవరికీ రాలేదు. సీఎం నీతీశ్‌ను అభినందిస్తూ ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్’ నుంచి ప్రశంసా పత్రం వచ్చింది. నీతీశ్ సాధించిన రాజకీయ విజయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి చర్చనీయాంశంగా మారింది. బిహార్ వికాసం కోసం నీతీశ్ చేస్తున్న నిరంతర కృషి మరోసారి ప్రపంచానికి తెలిసింది” అని పేర్కొంటూ జేడీయూ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేశారు.

# నచ్చిన వాచీలు పెట్టుకుంటాం శాంటోస్ డి కార్టియర్ వాచ్‌పై డీకే క్లారిటీ

**బెంగళూరు:** కరాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒకే రకమైన ఖరీదైన వాచీలు ధరించడం చర్చనీయాంశమవుతోంది. డీకే ధరించిన శాంటోస్ డి కార్డియర్ వాచ్‌ను లెక్కల్లో చూపించలేదంటూ శాసన మండలిలో విపక్ష నేత చదలవాడి నారాయణ స్వామి ఇటీవల వ్యాఖ్యానించడం తాజా చర్చకు కారణమైంది. అయితే ఈ ఆరోపణలను డీకే శివకుమార్ శుక్రవారంనాడు ఖండించారు. తన ఆస్తులన్నీ పారదర్శకంగా ఉన్నాయని చెప్పారు. బాధ్యత కలిగిన నారాయణస్వామి వంటి వ్యక్తులు ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం తగదని అన్నారు.తన వద్ద రూ.9 లక్షలు విలువచేసే రోలెక్స్, రూ.23.9 లక్షలు, రూ.12.06 లక్షలు విలువ చేసే రెండు కార్టియర్ వాచ్‌లు ఉన్నట్టు లోకాయుక్తకు తాను అఫిడవిట్ సమర్పించానని డీకే తెలిపారు. ఆ డాక్యుమెంట్ కాపీని కూడా ఆయన సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో షేర్



చేశారు.‘మిస్టర్ నారాయణ స్వామి... ఇదిగో నేను లోకాయుక్తకు సమర్పించిన అఫిడవిట్. మీలాంటి బాధ్యతల కలిగిన వ్యక్తి ముందువెనుకలు చూసుకోకుండా మాట్లాడటం తగదు. ఇందు వల్ల మీకు పెరిగే గౌరవం ఏమీ ఉండదు. నేను పారదర్శకంగా ఉండే వ్యక్తిని. నిజమే చెబుతాను, ఏదీ దాటిపెట్టే ప్రసక్తే లేదు’ అని డీకే పేర్కొన్నారు. నచ్చిన వాచ్‌లు ధరించే హక్కు తనకు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఉందని స్పష్టం చేశారు.దీనికి ముందు నారాయణ స్వామి మాట్లాడుతూ, సీఎం, డిప్యూటీ సీఎం ఒకరకమైన వాచ్‌లు ధరించడం బాగానే ఉందని, అయితే ఆయన (డీకే) అబద్ధం చెప్పడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ అఫిడవిట్‌లో రోలెక్స్ వాచ్ (రూ.9 లక్షలు), హబ్లాట్ వాచ్ (రూ.23.9 లక్షలు) ఉన్నట్టు ఆయన పేర్కొన్నారని, కానీ సిద్ధరామయ్య, శివకుమార్‌లు కార్టియర్ వాచ్‌లు ధరించారని అన్నారు. ‘మీరెక్కడ కార్టియర్ గురించి డిక్లేర్ చేశారు? అది దొంగిలించిన ఆస్తా, కొన్న ఆస్తా’ అని ప్రశ్నించారు. కాగా, గతంలో సిద్ధరామయ్య మొదటిసారి సీఎంగా ఉన్నసమయంలో ‘హబ్లాట్ వాచ్’ వివాదం తలెత్తడంతో దాన్ని స్టేట్ ప్రాపర్టీగా పేర్కొంటూ అసెంబ్లీ సెక్రటేరియట్‌కు ఆయన అందజేశారు.

# పాకిస్థాన్ రక్షణ దళాల తొలి చీఫ్‌గా అసిమ్ మునీర్ నియామకం

**ఇస్లామాబాద్:** ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిమ్ మునీర్ మరింత శక్తివంతంగా తయారయ్యారు. రక్షణ దళాలకు తొలి చీఫ్‌గా ఆయన్ను నియమిస్తూ పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి ఆదేశాలు జారీ చేశారు. అయిదేళ్ల పాటు అసిమ్ మునీర్ .. సీడీఎఫ్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్)గా కొనసాగనున్నారు. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవి కోసం మునీర్ పేరును పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రతిపాదించారు. అయితే ఆ ప్రతిపాదనకు ఆమోదం దక్కినట్లు పాక్ అధ్యక్ష కార్యాలయం తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్



పాత్రను ఇటీవల పాకిస్థాన్ క్రియేట్ చేసింది. రాజ్యాంగంలో 27వ సవరణ ద్వారా గత నెలల ఈ పాత్రను ఏర్పాటు చేసింది. మిలిటరీ కమాండ్‌ను కేంద్రీకృతం చేసేందుకు పాక్ సర్కారు ఈ నిర?యం తీసుకున్నది. అసిమ్ మునీర్‌కు మరిన్ని అధికారాలు ఇవ్వాలని షెహబాజ్ సర్కారు కొన్నాళ్లుగా ప్రయత్నిస్తున్నది. వాస్తవానికి నవంబర్ 29వ తేదీన ఆర్మీ చీఫ్‌గా మునీర్ మూడేళ్ల కాలపరిమితి ముగిసింది. జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధు సర్వీసును కూడా మరో రెండేళ్లకు పొడిగించారు. పాక్ సైనిక బలగాల ఆఫీసర్లు ఇద్దరికీ అసిఫ్ అలీ జర్దారి బెస్ట్ విషెస్ చెప్పారు.

# లివిన్ రిలేషన్‌పై రాజస్థాన్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు




**జైపూర్:** రాజస్థాన్ హైకోర్టు లివిన్ రిలేషన్‌షిప్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. యుక్త వయసు వచ్చిన ఇద్దరు వ్యక్తులు సహజీవనం చేయవచ్చు అని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ ఆ ఇద్దరికీ పెళ్లి ఈడు రాకున్నా.. లివిన్ రిలేషన్‌లో కొనసాగవచ్చు అని కోర్టు వెల్లడించింది. పెళ్లి వయసు నెపంతో రాజ్యాంగ హక్కుల్ని కొట్టిపారేయలేమని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ అనూప్ ధండ్ తన తీర్పులో ఈ వ్యాఖ్యలు చేశారు. 18 ఏళ్ల మహిళ, 19 ఏళ్ల అబ్బాయి.. తాజాగా రాజస్థాన్ హైకోర్టులో పిటీషన్ వేశారు. పరస్పర అంగీకారంతోనే ఇద్దరం రిలేషన్‌లో ఉన్నామని ఆ జంట కోర్టుకు చెప్పింది. 2025, అక్టోబర్ 27వ తేదీన సహజీవనం చేస్తామని ఓ ఒప్పందం కూడా కుదుర్చుకున్న విషయాన్ని ఆ జంట వెల్లడించింది.అయితే అమ్మాయికి చెందన కుటుంబం ఆ లివిన్ రిలేషన్‌ను వ్యతిరేకిస్తున్నది. తమను చంపేస్తామని అమ్మాయి ఫ్యామిలీ బెదిరిస్తున్నట్లు ఆ జంట పిటీషన్‌లో పేర్కొన్నది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును ఎవరూ పట్టించుకోవడం లేదని కూడా ఆ జంట తమ పిటీషన్‌లో ఆరోపించింది. ఆ పిటీషన్‌ను వ్యతిరేకిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేక్ చౌదరీ వాదించారు. అబ్బాయికి 21 ఏళ్లు నిండలేదని, ఇంకా అతనికి పెళ్లి వయసు రాలేదని కోర్టుకు తెలిపారు. సహజీవనం కొనసాగించేందుకు అతనికి పర్మిషన్ ఇవ్వవద్దు అని కోర్టుకు వెల్లడించారురు.కానీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయసు రాలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, స్వేచ్ఛా హక్కును హరించలేమని కోర్టు పేర్కొన్నది. భారతీయ చట్టాల ప్రకారం లివిన్ రిలేషన్‌ను నిషేధించలేమని, నేరంగా చూడలేమని కోర్టు చెప్పింది. పిటీషన్‌లో ఉన్న అంశాలను పరిశీలించాలని బిల్వారా, జోద్‌పూర్ పోలీసుల్ని జస్టిస్ ధండ్ ఆదేశించారు. యువ జంటకు రక్షణ కల్పించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది.


# దేవస్థానం సంపద దేవునిదే సుప్రీం సంచలన తీర్పు



**న్యూ ఢిల్లీ :**దేవస్థానాలకు సంబంధించిన సంపదపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. దేవస్థానం సంపద దేవునిదేనని స్పష్టం చేసింది. దేవస్థానం డబ్బును సహకార బ్యాంకుల మనుగడకు ఉపయోగించరాదని తేల్చి చెప్పింది. దేవస్థానం డిపాజిట్లను తిరిగి ఇవ్వాలన్న కేరళ హైకోర్టు ఆదేశాలను కేరళ సహకార బ్యాంకులు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. దీనిపై సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. కేరళ హైకోర్టు తీర్పులో తప్పేమీ లేదని సుప్రీంకోర్టు తెలిపింది.విచారణ సందర్ఠగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. ‘సహకార బ్యాంకుల్ని కాపాడటం కోసం గుడి డబ్బుల్ని వాడతారా? దేవుడి డబ్బుల్ని కేవలం గుడి ప్రయోజనాల కోసం మాత్రమే వాడాలి. అది ఆదాయ మార్గం కాకూడదు. సహకార బ్యాంకుల్ని కాపాడే మార్గం అస్సలు కాకూడుదు. సహకార బ్యాంకులు ప్రజల నమ్మకాన్ని పొందాలి. కస్టమర్లను ఆకర్షించలేకపోవటం..అన్నది సహకార బ్యాంకుల సమస్య’ అని అన్నారు.

# మమ్మల్ని క్షమించండి.. డిసెంబర్ 10 నుంచి యథావిధిగా సర్వీస్‌లు

**ఢిల్లీ :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. వందల సంఖ్యలో సర్వీస్‌ల రద్దుతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్న వేళ.. కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్కలక ప్రకటన చేశారు. ఊహించని అంతరాయానికి తమను క్షమించాలని కోరిన ఆయన.. శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు చేశామని వీడియో మెసేజ్ విడుదల చేశారు.‘కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం. అప్పటి నుంచి ఈ పరిస్థితి మరింత జఠిలంగా మారింది. డిసెంబర్ 5, శుక్రవారం మాత్రం సర్వీస్‌లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఒక్కరోజే 1000కి పైగా విమానాలను రద్దు చేశాం. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందుకు నా తరఫున, మా సంస్థ ఇండిగో తరఫున మీఅందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నా. సర్వీస్‌లు ఆలస్యంగా నడవడం, పలు విమానాలు రద్దు కావడంతో చాలామంది కష్టాలు పడుతున్నారు. ఇండిగోలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి కనీసం పది రోజులు పట్టేలా ఉంది. డిసెంబర్ 10-15 వరకూ సర్వీస్‌లు యథావిధిగా నడిచే అవకాశముంది’ అని పీటర్స్ పేర్కొన్నారు.



# శ్రీలంక ను కుదిపేసిన దిత్వా .. 486 మంది మృతి

**శ్రీలంక :** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు () సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. ‘ఆపరేషన్ సాగర్ బంధు’ పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్), భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం.. తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి

అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ



సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి.

దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్దాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగించాలి. చెత్త వేయకుండా నిరోధించాలి.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

**మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ**

**చదువుకు మీడియం అడ్డంకి కాదు**

**చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్**





**పల్నాడు,డిసెంబర్5:** గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాద్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంధాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌషకాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# టాటా ట్రస్టు నుంచి భారీగా ఎన్నికల విరాళాలు..

## ఒక్క పైసా అందుకోని టీడీపీ, జనసేన!

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ దేశీయ అతిపెద్ద వ్యాపార సంస్థల సమూహమైన టాటా గ్రూపు పెద్ద ఎత్తున విరాళాలు అందజేయడం చర్చనీయాంశం అవుతోంది. ఎన్నికలకు ముందు అధికార బీజేపీతోపాటు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి కూడా టాటా గ్రూపు విరాళాల అందజేసింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు నిధులు సమకూర్చిన టాటా గ్రూపులోని ప్రొగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్టు కొన్ని ముఖ్యమైన పార్టీలను విస్మరించడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. టాటా గ్రూప్ తన వ్యాపారాల ప్రయోజనాలను




దృష్టిలో ఉంచుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాజకీయ పార్టీలకు ఎన్నికల విరాళాలు సమకూర్చుతుంటుంది. దేశంలోని ఇతర పెద్ద కార్పొరేట్ సంస్థల మాదిరిగానే టాటా గ్రూప్ కూడా విరాళాలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయితే దేశంలోని మొత్తం పది పార్టీలకు విరాళాలు ఇచ్చిన టాటా గ్రూపునకు చెందిన పీఈటీ అత్యధికంగా కేంద్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న బీజేపీకి రూ.757 కోట్లు అందజేయడమే చర్చనీయాంశం అవుతోంది. మొత్తం పది పార్టీలకు కలిపి రూ.914 కోట్లు విరాళంగా ఇవ్వగా, అందులో 83 శాతం నిధులను బీజేపీకే కేటాయించడంపై పెద్ద చర్చ జరుగుతోంది. పీఈటీ నుంచి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి కేవలం రూ.77.3 కోట్లు మాత్రమే అందింది. ఇది బీజేపీకి అందిన విరాళంలో కేవలం 10 శాతం కూడా లేకపోవడం గమనార్హం. రెండు ప్రధాన జాతీయ పార్టీలతోపాటు తృణమూల్ కాంగ్రెస్, వైసీపీ, శివసేన, బీజేడీ, బీఆర్ఎస్, ఎల్జేపీ, జేడీయూ, డీఎంకే పార్టీలకు పీఈటీ నుంచి రూ.10 కోట్లు చొప్పున విరాళాలు అందాయి.

# శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

**ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత**


**సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు**



**కొలంబో,డిసెంబర్5:** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# బాలకృష్ణ అభిమానులకు నిరాశ

**అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ**



**హైదరాబాద్,డిసెంబర్5:** బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,డిసెంబర్5:** మగువలకు బంగారం ధరలు మళ్లీ షాకిచ్చాయి. నిన్న స్వల్పంగా తగ్గిన ధరలు.. శుక్రవారంమళ్లీ పెరిగిపోయాయి. రోజుకోలాగా బంగారం ధరలు హెచ్చు తగ్గులు అవుతున్నాయి. శుక్రవారం తులం గోల్డ్‌పై రూ.270 పెరగగా.. సిల్వర్ ధర మాత్రం దిగొచ్చింది. ఏకంగా రూ.4,000 తగ్గింది.బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.270 పెరిగి రూ.1,29, 930 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.250 పెరిగి రూ.1,19,100 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.210 పెరిగి రూ.97, 450 దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధర మాత్రం ఈరోజు భారీ ఉపశమనం కలిగింది.

# తెలంగాణ అండర్ 19 చెస్ జట్టుకు కోచ్ గా అనూప్ కుమార్....






**బెంగళూరు :** ఈనెల 5 నుంచి 7 వరకు జరుగనున్న 69వ కళాశాలల అండర్ 19 జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు కరీంనగర్ లోని జీనియస్ అకాడమీ డైరెక్టర్, కోచ్ కంకటి అనూప్ కుమార్ వ్యవహరిస్తున్నారు. గతంలో పలుమార్లు తెలంగాణ చెస్ జట్టుకు కోచ్ గా వ్యవహరించిన అనూప్ అండర్ 19 జట్టు కు కూడా కోచ్ గా వ్యవహరించడం విశేషం. ఈ సందర్భంగా అనూప్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా పాఠశాలల కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్ తోపాటు పలువురు క్రీడా సంఘం బాధ్యులు అభినందించారు

# రక్తపు గాయాలైనా వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు





**ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా**

జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో ని ఈరోజు రక్తపు గాయాలైనా వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు.గాయాలైన వ్యక్తి మరణించాడని వైద్యులు తెలియజేయడంతో పరారైన ఇద్దరు వ్యక్తులు.మృతి చెందిన వ్యక్తి మ్యాడ్ నవీన్ రెడ్డి (డిమ్ము)గా భావిస్తున్న పోలీసులు.బ్లేడ్ బ్యాచ్ వ్యక్తిగా అనుమానిస్తున్న పోలీసులు.జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు లో నివాసం ఉంటున్నట్టు సమాచారం కొంతమందితో కలిసి గత రెండు రోజులుగా జల్సా చిలకల్లు లో హత్య జరిగి ఉంటుందని అనుమానిస్తున్న పోలీసులు.ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చిన వారికోసం గాలిస్తున్న పోలీసులు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

# విద్యలో సమూల మార్పులకు శ్రీకారం కొట్టే శివకుమార్, క్లస్టర్ ఇంచార్జి, చిన్నగొట్టిగల్లు





**చిన్న గుడ్డి కళ్ళు** :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా విధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని చిన్నగొట్టిగల్లు క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ అన్నారు.. చిన్నగొట్టిగల్లులో శుక్రవారం తల్లిదండ్రులు,విద్యార్థులు, అధ్యాపకులతో ఆత్మీయ సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ విద్యా విధానంలో దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా ముందుకు వెళుతుందన్నారు..అన్ని విధానాల్లో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి సూచనలు మేరకు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు..అవి అమలు అవుతున్నాయని పేర్కొన్నారు..విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలు,ఇతర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని,ఉపాధ్యాయుల కు కూడా పని భారం తగ్గించి కేవలం బోధనకే వారిని పరిమితం చేయడం జరిగిందన్నారు... ఇటువంటి సమావేశాల వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడి ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు దోహదపడుతుందన్నారు. చంద్రగిరి శాసనసభ్యులు శ్రీ పులివర్తి నానీ అన్న గారి సూచనల మేరకు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,( పజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు..

# గుర్తుతెలియని వాహనం డి గేద మృతి



**రామాపురం డిసెంబర్ 5 :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు రైతు భరోసా కేంద్రం ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చప్పిడి లక్ష్మీనారాయణకు చెందినగేద మృతి చెందిన ది దీని70. వేల రూపాయలు అని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు

# అగ్నిమాపక నూతన భవన కేంద్రానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**అగ్నిమాపక భవనం నిర్మాణం 40 ఏళ్ల కల అన్న ఎమ్మెల్యే అమిలినేని**
**2.25 కోట్లతో నూతన భవన నిర్మాణం**





**కళ్యాణదుర్గం డిసెంబర్ 5**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో 40 ఏళ్లుగా స్వంత భవనానికి నోచుకోని అగ్నిమాపక కేంద్రానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 2.25 కోట్ల రూపాయలతో ఏర్పాటు కాబోతోంది. శుక్రవారం కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో 60 సెంట్ల స్థలంలో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అగ్నిమాపక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , అగ్నిమాపక శాఖ అధికారులు, టీడీపీ సీనియర్ నాయకులతో కలసి భూమిపూజ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బందికి స్వంత భవనం లేకపోవడంతో సిబ్బంది కూర్చోవడానికి కూడా ఇబ్బందిగా ఉందని ఇదే విషయాన్ని రాష్ట్ర హెూమ్ మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అనుమతులు మంజూరు చేశారని, దాంతో పాటు నూతన అగ్నిమాపక పరికరాలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి తీసుకువచ్చారని, భవనాన్ని 18 నెలల్లో పూర్తి చేసి వారికీ అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి టిడిపి సీనియర్ నాయకుడు మల్లికార్జున టిడిపి నాయకులు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పితామహుడు - డా: బి ఆర్ అంబేద్కర్

**(06 డిసెంబర్ "డా: బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి" సందర్భముగా)**

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు.

డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:

14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొం టూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యా లయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

భారత రాజ్యాంగ పితామహుడు:

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్:

భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు.అంబేద్కర్ రచించిన ఆత్మకథ ను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాం శంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రం లో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది,పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం....


**పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం**
**కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ**
**పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్.**





**కరీంనగర్** లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు.స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత....36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషిం చడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీ య అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీ పురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష్ఠ, సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు. వృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు.పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థ్ులకు నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వామిలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్ర మాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామ స్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

# మేళ్ల చెరువులో ఫ్లోటింగ్ వెట్లాండ్స్ - ఫ్యాక్ట్‌సెట్ సీఎస్ఆర్ నిధులతో పర్యావరణ సేవ






**రామచంద్రాపురం, :** ఫ్యాక్ట్‌సెట్ సంస్థ సీఎస్ఆర్ నిధుల సహకారంతో వెదాంశి ఫౌండేషన్ , తెల్లాపూర్ నేబర్‌హుడ్ అసోసి యేషన్ సంయుక్తంగా మెల్లచెరువులో ఫ్లోటింగ్ వెట్లాండ్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ వెట్లాండ్స్‌లో కన్నా ఇండికా మొక్కలను నాటారు. బలమైన వేర్లు, లోహాలు మరియు పోషకాలు శోషించే గుణం, నీటిని శుద్ధి చేసే సూక్ష్మజీవుల పెరుగుదలకు సహకరించే లక్షణాల వల్ల ఈ మొక్కలు నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తేనా అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ చెరువు పరిరక్షణకు నడుం బిగించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా చెరువు పరిరక్షణకు ముందుకు వచ్చిన ఫ్యాక్ట్ సెట్ సంస్థ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెరువుల వదిలిన మొక్కలకు నీటిని శుద్ధి చేసే గుణం ఉంటుందని ఆయన తెలిపారు. దీనివలన చెరువుకి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ప్రధానంగా చెరువుల పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని కోరారు. తెల్లాపూర్ నీటి సంఘం అధ్యక్షుడు వడ్డే నర్సింహులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కలుషితమవుతున్న ఈ చెరువు శుద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో 100 మందికి పైగా ఫ్యాక్ట్‌సెట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమరెడ్డి, బీఆర్ఎస్ నేతలు శ్రీశైల%శ్% యాదవ్, ఉమేష్, శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పవని, సి.పి. రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. తెనా సభ్యులు సుధాకర్, రవి రమణ, దీప్తి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం






**రైల్వే కోడూరు** :పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమన్వయం అవసరం ప్రభుత్వ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఓబులవారిపల్లెలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్య, క్రీడలలో పిల్లల ప్రతిభను గుర్తించాలి అని సూచించిన అరవ శ్రీధర్ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ పాఠశాల అభివృద్ధిపై కీలక సూచనలు చేసిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల%-%ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంకు ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరైరు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలో ఎలా చదువుకుంటున్నారు, ఇంట్లో ఎలా ప్రవర్తిస్తున్నారు అన్న విషయాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉండాలి అని పేర్కొన్నారు. కనీసం రెండు మూడు నెలలకు ఒకసారి పాఠశాలను సందర్శించి టీచర్లతో మాట్లాడాలని, దీనివల్ల పిల్లల ప్రగతి స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు.పిల్లలు ఎక్కువ సమయం పాఠశాలల్లోనే గడుపుతారు కాబట్టి, వారి ఆసక్తులు, అభిరుచులు, విద్యపై శ్రద్ధ గురించి ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఉంటుందని అరవ శ్రీధర్ అన్నారు. ప్రతి విద్యార్థి చదువు తో పాటు, కొంతమంది క్రీడలు, ఇతర రంగాల్లో కూడా మెరుగైన ప్రతిభ చూపగలరని, తల్లిదండ్రులు పిల్లల ఆసక్తి ఏ దిశలో ఉందో గుర్తించి ఆ దిశలో ప్రోత్సహించాలని సూచించారు.అలాగే విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనపై ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గా పేరు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. భోజన వసతిపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులపై పిల్లల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవడం అవసరమని సూచించారు. కార్యక్రమం చివరలో బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొన్న.. ఎమ్మెల్యే అమిలినేని

**విద్యార్థుల్లో మరింత నైపుణ్యాలు పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే అమిలినేని**

**కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఏర్పాటు**

**మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కు రావడం నా అదృష్టం అన్న ఎమ్మెల్యే**






**కళ్యాణదుర్గం డిసెంబర్ 5 :**విద్యార్థుల ప్రవర్తన వారి ఎలా చదువుతున్నారు, వారి ప్రోగ్రెస్ ఎప్పటికప్పుడు తల్లిదండ్రు లు తెలుసుకోవడం కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడం వారికి మెరుగైన విద్యను ప్రయివేటు పాఠశాలలకు దీటుగా అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు.. అంతే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, ఇక పదవ తరగతిలో 580 మార్కులు పైన వచ్చిన వారి విద్యా శాఖ అధికారులు మంత్రి నారా లోకేష్ వద్దకు తీసుకెళ్లి అక్కడి నుంచి విమానంలో విహారానికి కూడా తీసుకెలతారని కాబట్టి ప్రతి ఒక్కరు అందుకు తగ్గట్టుగా చదివి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ కళాశాల సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# మొబైల్ టవర్లను త్వరగా ఏర్పాటు చేయండి.. మంత్రి పెమ్మసానితో ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో మొబైల్ టవర్ల అంశం.**

**సిగ్నల్ సమస్యలతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు.**

**బిఎస్ఎన్ఎల్ కొత్త టవర్లు త్వరగా ఏర్పాటు చేయాలి.**

**కేంద్ర మంత్రి పెమ్మసానికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి.**



**ఏలూరు:** ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎప్పట నుంచో పెండింగ్ లో ఉన్న బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్ల ఏర్పాటు అంశంపై అధికారులకు వెంటనే ఆదేశాలు జారీచేయా ల్సిందిగా కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. శుక్రవారం పార్లమెంటులో కేంద్ర మంత్రిని కలిసిన ఏలూరు ఎంపీ, ఏలూరు పార్లమెంట్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో మొబైల్ నెట్వర్క్ కవరేజ్ సరిగా లేని విషయాన్ని, కొత్త మొబైల్ టవర్లు ఏర్పాటు చేయవలసిందిగా గతంలోని కోరగా, కేంద్రం అంగీకరించిన విషయాన్ని కూడా ఎంపీ మంత్రి పెమ్మసానికి గుర్తు చేశారు. సిగ్నల్ నెట్ వర్క్, కనెక్టివిటీ సమస్యల వల్ల ఈ గవర్నెన్స్ సహా బ్యాంకింగ్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ, ప్రజా అవసరాలు, గ్రామీణ అభివృద్ధి సేవలు ప్రభావితం అవు తున్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. అనేక గ్రామీణ, సెమీ అర్బన్ మండలాల్లో కొత్త బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు కేంద్ర స్థాయిలో ఆమోదం కోసం చాలా కాలంగా పెండింగ్లో ఉన్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి వ్యవహారాలను పర్యవేక్షించడంలో మంత్రి పెమ్మసాని చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్ల ఏర్పాటుకు వేగంగా చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో మొబైల్ సిగ్నల్ సమస్యలపై సీరియస్ గా దృష్టి సారించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇటీవల బిఎస్ఎన్ఎల్ అధికారులతో ఏలూరులో సమావేశం ఏర్పాటు చేసి కొత్త టవర్ల ఏర్పాటు అంశాన్ని సమీక్షించిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా శుక్రవారం ఢిల్లీ లో కేంద్రమంత్రిని కలిసి మొబైల్ టవర్ల ఏర్పాటుకు ఒత్తిడి తీసుకువచ్చారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని వీలైనంత త్వరలో మొబైల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీ కృషితో తొందరలోనే ఏలూరు పార్లమెంటు పరిధిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు.

# చంద్రబాబు అసమర్ధత వల్లే రైతుల ఆత్మహత్యలు

**సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర.. రైతు పండించిన పంటకు ఇవ్వలేరా?**

**అరటి రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం**

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**

**వెల్లుట్లలతో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్**

**కుటుంబ సభ్యులకు ఓదార్పు.. అండగా ఉంటామని భరోసా**

**రైతు నాగలింగం ఆత్మహత్యను వక్రీకరిస్తారా? : శైలజానాథ్**

**కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**






**పుట్లూరు :**ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్సీపీ నేతలు ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై.. అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుంచి 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో రైతుల వలసలు, ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ అలాంటి పరిస్థితి వస్తోందని తాము హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు. "మీ నిర్లక్ష్యం, మీ అసమర్ధత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరు అని అన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు.

# సానిపాయ అడవుల్లో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**రాయచోటి,:**సానిపాయ అటవీ పరిధిలో ఎనిమిది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి 12ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఎఎస్పీ శ్రీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ బృందం స్థానిక ఎఫ్బీఓ ఎ. అంజ.నా స్వాతితో కలసి గురువారం అన్నమయ్య జల్లా సానిపాయ అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున రాయవరం సెక్షన్ చిన్నముచ్చురాళ్ల గుట్ట వద్దకు చేరుకోగా, అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని సమీపించడంతో వారు పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి చుట్టుముట్టారు. వారిని అధీనంలోకి తీసుకుని చుట్టుపక్కల పరిశీలించగా, 12ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు కల్లకురిచ్చి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె శ్రీనివాస్ వారిని విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## రామాపురంలో కుక్కల బెడద ఎక్కువ



**రామాపురం డిసెంబర్ 5 :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు హైవే రోడ్డుపై కుక్కల బెడద ఎక్కువ అయినది దీనివల్ల వాహనదారులు మరియు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వాహనదారులకు అడ్డుగా వచ్చి వారిని కింద పడి వేస్తున్నాయి మరియు పెద్ద వాహనాలు చాలా ఇబ్బందులు కలిగిస్తున్నాయి రోడ్డుపైన ప్రజలు ఒక్కరుగా పోవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు

## మందలపు కుటుంబానికి వివిఎస్ రెడ్డి పరామర్శ



**ఏలూరు జిల్లా 5:**
వైయస్సార్ కాంగ్రె బి విఎస్స పార్టీ నాయకులు మాజీ సమితి అధ్యక్షులు మందలపు సత్యనారాయణ గారి మృతి పట్ల చింతలపూడి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిఎస్ రెడ్డి తమ సంతాపాన్ని తెలియజేసి మందలపు సత్యనారాయణ గారి కుమారుడు సాయిబాబా గారిని పరామర్శించారు

## చెవిరెడ్డిపై చెరగని అభిమానం..



**చంద్రగిరి, :**మద్యం అక్రమ కేసులో 171 రోజులుగా నిర్బంధంలో వున్న చెవిరెడ్డిపై అభిమానం చెక్కు చెదరడం లేదు. విజయవాడ ఏసీబీ కోర్టుకు తీసుకువచ్చినపుడల్లా వందలాది మంది నేతలు ఆయనను కళ్లారా చూడటానికి బస్సులు, రైళ్లు, కార్లలో పరుగెడుతు న్నారు.. తమ అభిమాన నాయకుని పట్ల చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను ఎండ గడుతూ తమ నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశిస్తున్నారు. అందులో భాగంగానే డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటలకే విజయవాడ ఏసీబీ కోర్టు వద్దకు పార్టీ నేతలు, కార్యకర్తలు, చెవిరెడ్డి అభిమానులు చేరుకుని కోర్టు వద్దకు వచ్చిన చెవిరెడ్డిని కలుసుకున్నారు. ఆ తరువాత ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలకు అండగా నిలబడ్డారు.


## మెగా పేరెంట్ - టీచర్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా :** వత్సవాయి మండలం, కన్నెవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ సమావేశంలో ప్రధాన అతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని, విద్యార్థుల అభివృద్ధి – పాఠశాల పురోగతి పై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య అనేది ప్రతి కుటుంబం భవిష్యత్తుకు పునాది. ప్రభు త్వం విద్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకోవడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యవృద్ధి కార్యక్రమాలు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం. పాఠశాల%–%తల్లిదండ్రులు%–%ఉపాధ్యాయులు కలిసి పనిచేసినప్పుడు మాత్రమే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుంది. కన్నెవీడు పాఠశాలని మరింత ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దడానికి నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంఈఓ. లహోరి.నాగరాజు,కర్నాటి రఘు గ్రామ పార్టీ అధ్యక్షులు, కర్నాటి వెంకటరావు మాజీ సర్పంచ్,కర్నాటి శంకరరావు సొసైటీ అధ్యక్షులు,అదిమల్ల రమేష్ బాబు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విద్యా కమిటీ చైర్మన్ కొల్లూరి పుల్లారావు, ఎంపీటీసీ లవాడియా లక్ష్మి మంగతా నాయక్, మరియు గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముస్లింల ర్యాలీ



**రైల్వే కోడూరు,** రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ రైల్వే కోడూరు ముస్లిం సోదరులు జిమియా మసీదు నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు .అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు . సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం మాకు వద్దు ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్న రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే బాగుంటుందని తెలిపారు నియోజకవర్గ 27 వేల ముస్లిం ఓటర్ల తరఫున డిమాండ్ చేశారు. రాయచోటి వల్ల గత మూడేళ్ల నుండి ఎన్నో పడరాని పాట్లు పడ్డామని దానికంటే కూడా పాత జిల్లా కేంద్రం కొన్ని వందల రెట్లు మేలని జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ఒక సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ దాటుకొని చెయ్యరు నది దాటుకొని ఎంతో భీకర ప్రయాణం చేయాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి అందరికీ అనుకూలంగా ఉండే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే అన్ని విధాలుగా ప్రజలకు అనుకూలంగా ఉంటుంది . అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ప్రకటించకపోతే ఈ ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**రైల్వే కోడూరు, :** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్లో మరియు ఎంపీపీ స్కూల్లో తూరుపల్లె ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం(మేఘ పిటిఎం )కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పిల్లలు తల్లిదండ్రులతో ఏవిధంగా నడుచుకోవాలి అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు నాయకులు తదితరులు భోజనం చేశారు. ప్రిన్సిపాల్ లలితా కుమారి వేణుగోపాల్ రెడ్డి అనంతరాజుపేట సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఎంపిటిసి బండారు మల్లికార్జున పాల్గొన్నారు

శనివారం, డిసెంబర్ 06, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## బ్రౌన్ రైస్ వర్సెస్ రెడ్ రైస్.. ఎందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి..? ఆరోగ్యం కోసం దేన్ని తినాలి..?



ఆరోగ్యంగా ఉండేందుకు గాను చాలా మంది ప్రస్తుతం తెల్ల అన్నంకు బదులుగా బ్రౌన్ రైస్ తింటున్నారు. బ్రౌన్ రైస్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. తెల్ల అన్నానికి బదులుగా రోజూ బ్రౌన్ రైస్‌ను తింటే పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. అయితే రైస్‌లో కేవలం బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన రైస్ వెరైటీలు ఇంకా అనేకం ఉన్నాయి. వాటిల్లో రెడ్ రైస్ కూడా ఒకటి. ఈ వెరైటీ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. అయితే దీని రంగు కారణంగా చాలా మంది దీన్ని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ రైస్ కూడా మనకు అనేక లాభాలను అందిస్తుంది. బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్ లోనూ అనేక పోషకాలు ఉంటాయి.అయితే ఈ రెండింటిలో దేన్ని మనం తినాలి, ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? అన్న వివరాలను పోషకాహార నిపుణులు వెల్లడిస్తున్నారు.తేడాలు ఇవే..ఫైబర్ విషయానికి వస్తే ఇది బ్రౌన్ రైస్, రెడ్ రైస్ రెండింటిలోనూ ఉంటుంది. కానీ రెడ్ రైస్‌లో ఇది కాస్త ఎక్కువ మోతాదులో ఉంటుంది. కనుక ఫైబర్ విషయంలో రెడ్ రైస్‌ను విన్నర్‌గా చెప్పవచ్చు. అలాగే గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ బ్రౌన్ రైస్ కన్నా రెడ్ రైస్‌కే తక్కువగా ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారికి బ్రౌన్ రైస్ కన్నా రెడ్ రైస్ ఎక్కువ మేలు చేస్తుంది. కాబట్టి ఈ విషయంలోనూ రెడ్ రైస్‌ను విజేతగా చెప్పవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇక ఈ రెండింటిలోనూ మెగ్నిషియం, ఫాస్ఫరస్ సమానంగానే ఉంటాయి. కానీ ఐరన్, జింక్ వంటి పోషకాలు మాత్రం రెడ్ రైస్‌లోనే అధికంగా ఉంటాయి. కనుక ఈ రెండు రకాల రైస్‌లలోనూ రెడ్ రైస్‌ను క్లియర్ విన్నర్ అని చెప్పవచ్చు. కనుక పోషకాల విషయానికి వస్తే రెడ్ రైస్‌లోనే అధికంగా ఉంటాయి. కాబట్టి బ్రౌన్ రైస్‌ను తింటున్నవారు ఈ రైస్‌ను తింటే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది.రెడ్ రైస్‌తో అనేక లాభాలు..రెడ్ రైస్‌ను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఇందులో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక ఈ రైస్‌ను తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రెడ్ రైస్‌ను తినడం వల్ల అధిక మొత్తంలో ఐరన్‌ను పొందవచ్చు. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీని వల్ల రక్తహీనత తగ్గుతుంది. అలాగే ఈ రైస్‌ను తింటే జింక్ కూడా ఎక్కువగానే లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. అలాగే పురుషుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వీర్యం అధికంగా ఉత్పత్తి అవుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. అదేవిధంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.గుండె ఆరోగ్యానికి..ఇక రెడ్ రైస్‌ను తింటే మెగ్నిషియం అధికంగా లభిస్తుంది. ఇది రక్త నాళాలను వెడల్పు చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ రైస్ ఎంతో మేలు చేస్తుంది. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. రెడ్ రైస్‌ను తినడం వల్ల క్యాల్షియం అధికంగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది.ఈ రైస్‌లోని మెగ్నిషియం కండరాల నొప్పులను తగ్గిస్తుంది.దీని వల్ల రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోవడం కూడా తగ్గుతుంది.రెడ్ రైస్‌ను తింటుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ రైస్‌లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా రెడ్ రైస్ వల్ల మనకు అనేక లాభాలు ఉంటాయి. కనుక బ్రౌన్ రైస్ తింటున్నవారు ఈ రైస్‌ను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోండి. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## కొత్తిమీర ఆకులను నేరుగా తినలేరా..? అయితే జ్యూస్ చేసి రోజూ తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



కొత్తిమీరను చాలా మంది రోజూ వంటల్లో వేస్తుంటారు. అనేక రకాల కూరల్లో కొత్తిమీర ఆకులను వేస్తారు. కానీ తినేటప్పుడు ఈ ఆకులు వస్తే మాత్రం తీసి పక్కన పెడతారు. అయితే అలా పక్కన పెడితే అనేక పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. కొత్తిమీర ఆకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. అందువల్ల వాటిని కచ్చితంగా తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. అయితే కొత్తిమీర ఆకులను నేరుగా తినలేని వారు వాటి ఆకులను జ్యూస్‌గా చేసి అయినా తాగవచ్చని సూచిస్తున్నారు. కొత్తిమీర ఆకులను శుభ్రంగా కడిగి వాటిని కట్ చేసి మిక్సీలో వేసి జ్యూస్‌లా పట్టాలి. అనంతరం ఆ జ్యూస్‌ను 30 ఎంఎల్ మోతాదులో ఉదయం పరగడుపునే తాగాలి. ఇలా కూడా కొత్తిమీర ఆకులను తీసుకోవచ్చు. ఈ విధంగా ఈ ఆకుల జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే అనేక లాభాలు కలుగుతాయని, పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యానికి..కొత్తిమీర ఆకుల జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. ఈ ఆకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటీన్, క్వర్సెటిన్ వంటి సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులతో జ్యూస్ తయారు చేసి సేవిస్తే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల వాపులు తగ్గుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకుల్లో అధికంగా ఉండే విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల బీపీని నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.జీర్ణ వ్యవస్థకు..కొత్తిమీర ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే క్లాట్స్ కరిగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఈ రసాన్ని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ ఆకుల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. కనుక జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ సమస్య తొలగిపోతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణమై జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కొత్తిమీర ఆకుల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా నిరోధించవచ్చు.చర్మ సమస్యలకు..కొత్తిమీర ఆకుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఈ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకుల జ్యూస్‌ను తాగుతుంటే చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా చర్మంపై ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే చర్మంపై ఉండే ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. గజ్జి, తామర వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇలా కొత్తిమీర ఆకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. కనుక ఈ ఆకులను నేరుగా తినలేకపోతే వీటిని జ్యూస్ చేసుకుని అయినా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తా

**- గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**
**- ముజాహిద్ పూర్ సర్పంచ్ అభ్యర్థి పోమాల అనంతయ్య**



**వికారాబాద్ జిల్లా డిసెంబర్ 6 పరిగి :** ఒక్క అవకాశం ఇవ్వండి ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం గ్రామ అభివృద్ధి కొరకై పనిచేస్తా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్, సర్పంచ్ అభ్యర్థిగా పోమాల అనంతయ్య, పోటీ చేస్తున్న సందర్భంగా శుక్రవారం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభలు కొప్పుల మహేష్ రెడ్డి, సమక్షంలో ముజాహిద్ పూర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోమాల అనంతయ్య, ను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భేదాభి బేదాలు లేకుండా అందరూ సానుకూలంగా కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారితో గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ చేపట్టిన 6 గ్యారంటీల బాకీ కార్డును ప్రజలకు చూయిస్తూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. ఓట్ల కోసం ఇంటి దగ్గరికి వచ్చే కాంగ్రెస్ నాయకులను 2500 తులం బంగారం గ్యాస్ సబ్సిడీ హామీలు ఎక్కడని నిలదీయండి అంటూ మహిళలు ప్రశ్నించాల న్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పోమాల అనంతయ్య, మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం, అభివృద్ధి, గ్రామ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. గ్రామంలో పలు సమస్యలపై తమకున్న అవగాహనతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పరిశుభ్రత పచ్చదనం, తాగునీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు,మహిళలకు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం వంటి అంశాలు తన ప్రాధాన్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలుగా రాజకీయంలో ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ... గ్రామ సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాజకీయ అనుభవంతో గ్రామ అభివృద్ధికి పాటు





పడతానని తెలియజేశారు. ఆత్మీయతతో గ్రామ ప్రజలు నమ్మకం ఉంచితే మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానికులు వారి అభ్యర్థిత్వాన్ని స్వాగతించడంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాసని పెంటయ్య, మాజీ సర్పంచ్ సునీత సార శ్రీనివాస్, లక్ష్మీ ఆనంద్, శ్యామ్ రావు, సందని రామకృష్ణ, చిట్టెల వెంకటయ్య, బోడికే అరవింద్, కోరే మల్లేశం, బంగారి నర్సింలు, చిట్టెల యాదయ్య,ఎదిరే చిన్న నరసింహులు,బంగారి రాజు,విజయేందర్ రెడ్డి,దాసరి రామకృష్ణ, చాకలి బాలరాజ్, కాకి బిచ్చన్న, ఉప్పరి వేణు, కిన్నెరి రాములు, గుండా వెంకటయ్య, గుండా రాజు, ఉప్పరి కేశవులుసాగర్, పోమాల నరేష్ ముదిరాజ్, ఫిరోజ్, శేఖర్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లోకి బస్సు రాక కాలేజీ వెళ్లే పిల్లలు నాన్న తంటలు పడుతున్నారు






**కౌటాల 05 డిసెంబర్ :**నిజమే కాలేజీ కి వెళ్లేపిల్లలు ఆర్టీసీ బస్సు పై ఆధారపడి కాలేజీకి వెళ్ళాలి అనుకునే పిల్లలు నెలల తరబడి బస్సులు రాక రోడ్లు బాగోలేక ఇటు ప్రయాణికుల ఇబ్బందులు మరలా చూస్తే కాలేజీకి వెళ్లే పిల్లలు కాలేజీకి వెళ్లలేక ఇంట్లోనే ఉంటూ పొలం పనులకు వెళుతూ ఇలానే కాలం గడుపుతున్నారు ఇంటర్ డిగ్రీ చదివే పిల్లలు తను చదువులు మరిచిపోయి ఇంటి పనుల అన్నిటిలో నిమగ్నం అవుతూ ఉన్నారు బస్సుల రాకపోకలకు నోచుకోలేని పల్లెలు ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లోని.మొగుడు దగడు. తాటి నగర్. బాలేపల్లి. వీరు దండి. గుండాయి పేట్. ఈ గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక కాలేజీకి వెళ్లవలసిన పిల్లలు పొలం పనుల్లో ఉండిపోతూ తన బంగారు భవిష్యత్తును చేతులారా పోగొట్టుకుంటున్నారు ఈ సమస్యల పైన ప్రభుత్వము ఎంబడే స్పందించి రోడ్లు బాగు చేసి బస్సుల సౌకర్యాన్ని మెరుగువంతం చేయాలని కాలేజీ పిల్లలు ప్రజలు కోరుతున్నారు..

# జ్వరం తగ్గాక నోట్లో ఉన్న చేదు రుచి పోవడం లేదా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



సీజన్లు మారినప్పుడు లేదా దోమలు కుట్టినప్పుడు, ఫుడ్ పాయిజనింగ్ జరిగినప్పుడు సాధారణంగా చాలా మందికి జ్వరం వస్తుంది. ఇది అనేక రకాలుగా ఉంటుంది. సీజన్లు మారినప్పుడు సాధారణ జ్వరం వస్తుంది. కానీ దోమలు కుట్టినా లేదా ఫుడ్ పాయిజన్ అయినా విష జ్వరాలు వస్తాయి. అయితే జ్వరం ఏదైనా సరే నిర్లక్ష్యం చేయకూడదు. కచ్చితంగా డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. ఈ క్రమంలోనే జ్వరం తీవ్రతను బట్టి వైద్యులు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అయితే జ్వరానికి ఇచ్చే మందులను వాడితే సహజంగానే నోరంతా చేదుగా మారుతుంది. దీంతో చాలా మంది ఆహారాలను సరిగ్గా తినలేరు. జ్వరం తగ్గిన తరువాత మందులను వాడడం ఆపేసినా కూడా నోట్లో చేదు తగ్గదు. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. అయితే పలు చిట్కాలను పాటిస్తే ఈ సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు. నోట్లో చేదును త్వరగా పోగొట్టవచ్చు.పుదీనా, కొత్తిమీర ఆకులు..జ్వరం తగ్గిన తరువాత నోట్లో ఉండే చేదు త్వరగా తగ్గాలంటే అందుకు పుదీనా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలను తగ్గిస్తాయి. అలాగే నోట్లో చేదుకు కారణం అయ్యే పదార్థాలను తొలగిస్తాయి. ఇక ఇందుకు గాను 3 లేదా 4 పుదీనా ఆకులను తీసుకుని బాగా కడిగి అనంతరం వాటిని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తే నోట్లో ఉండే చేదు త్వరగా తగ్గుతుంది. మళ్లీ ఆహారాల రుచి సరిగ్గా తెలుస్తుంది. ఇక ఈ సమస్యకు కొత్తిమీర ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. నోట్లోని చేదును తగ్గించుకునేందుకు గాను కొత్తిమీర ఆకులను తినవచ్చు. వీటిని నములుతున్నా ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా వెల్లుల్లి రెబ్బలను, ఎండు కారాన్ని వేసి దంచి వెల్లుల్లి కారం చేయాలి. దీన్ని అన్నంలో నెయ్యితో కలిపి తినాలి. ఇలా రెండు పూటలు చేస్తే ఫలితం ఉంటుంది.ఉల్లిపాయల కారం..జీలకర్రను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తే నోట్లో ఉండే చేదు పోతుంది. ఆకలి పెరుగుతుంది. ఆహారాన్ని మళ్లీ ఎప్పటిలా తింటారు. అలాగే పచ్చి మిర్చిని నేరుగా అలాగే తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. దీంతో రుచి కళికలు ఉత్తేజం చెందుతాయి. తిరిగి రుచి తెలుస్తుంది. నోట్లో ఉండే చేదు పోతుంది. అయితే కారం తినే వారు మాత్రమే దీన్ని పాటించాలి. అందరూ పచ్చి మిర్చిని నేరుగా తినలేరు. ఇక వెల్లుల్లి రెబ్బలతో కారం చేసి తిన్నట్లుగానే ఉల్లిపాయలతోనూ కారం చేసి తినవచ్చు. ఇలా తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నోట్లో ఉండే చేదు త్వరగా తగ్గుతుంది.మిరియాల రసం..మిరియాలతో రసం చేసి అన్నంలో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. అయితే నోట్లో చేదుగా ఉన్నవారు ఇలా తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. మిరియాల రసంతో అన్నం తింటే నోట్లో ఉండే చేదును తగ్గించుకోవచ్చు. అలాగే ఆకలి పెరుగుతుంది. ఆహారాన్ని ఎప్పటిలాగే తింటారు. జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. ఇక పండు మిరపకాయలు, పుంటి కూర వంటి వాటితో పచ్చళ్లను తయారు చేసి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి కూడా నోట్లోని చేదును తగ్గించగలవు. నోటికి రుచి తెలిసేలా చేస్తాయి. అలాగే ఆల్ బుఖరా పండ్లను తిన్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉన్నాయి. వీటిని తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా జ్వరం వచ్చాక నోట్లో ఉండే చేదును తగ్గించేందుకు లేదా పూర్తిగా తొలగించేందుకు ఈ చిట్కాలు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి.

# ఫైనల్ మ్యాచ్‌కు పెద్ద మార్పులు!

## ప్రసిద్ధ్ కృష్ణకు ఉద్వాసన పలికే చాన్సే

## నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం!!

## నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మూడో వన్డే

భారత్- దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. విశాఖపట్నంలో జరిగే మూడో, చివరి వన్డే రెండు జట్లకు 'డూ ఆర్ డై' మ్యాచ్ అవుతుంది. మొదటి మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత, భారత్ రెండో వన్డేలో ఘోరంగా దెబ్బతింది. దక్షిణాఫ్రికా 359 పరుగుల భారీ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ కెప్టెన్సీలోని జట్టుపై ఒత్తిడి రెట్టింపు అయింది. రెండో వన్డేలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ. 8.2 ఓవర్లలో 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ప్రదర్శన మొత్తం సిరీస్‌లో సాధారణంగా ఉంది. నిరంతరం పరుగులు ఇవ్వడం, ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోవడంతో, సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు మార్పులకు మాత్రమే అవకాశం ఉంది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణను జట్టు నుంచి ఉద్వాసన పలకాలని భావిస్తున్నారు.నివేదికల ప్రకారం, అతని స్థానంలో యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. నితీష్ రెడ్డి దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. డెత్ ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంతో పాటు వికెట్లు తీసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాడు. విశాఖపట్నం పిచ్ బ్యాటింగ్‌కు సహకరిస్తుంది. కాబట్టి, జట్టుకు బ్యాటింగ్‌లో లోతును అందించగల ,బౌలింగ్‌లో ఆరో ఆప్షన్‌గా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం. గత రెండు మ్యాచ్‌లలో టీమ్ ఇండియా చివరి ఓవర్లలో పరుగులు సాధించడంలో ఇబ్బంది పడింది. అటువంటి పరిస్థితిలో, నితీష్ రెడ్డిని చేర్చడం భారత బ్యాటింగ్‌కు బలాన్ని చేకూరుస్తుంది. జట్టు సమతుల్యతను కూడా మెరుగుపరుస్తుంది.ప్రసిద్ధ్ కృష్ణను తొలగిస్తే, బౌలింగ్ యూనిట్ ఈ విధంగా ఉండవచ్చు, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ రెడ్డి ఆరో బౌలర్‌గా ఉంటారు. ఈ కలయిక జట్టుకు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో స్థిరత్వాన్ని అందిస్తుంది. ఆఖరి వన్డేలోనూ టీమిండియా తుది జట్టులో మార్పులు చేసే అవకాశం లేదు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ అందుకున్నాడు. అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. దాంతో రిషభ్ పంత్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాలను యశస్వి జైస్వాల్ అందిపుచ్చుకోలేక పోయాడు.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అయితే మూడో వన్డేలో అతనికి ఆఖరి అవకాశం దక్కనుంది. ఒకవేళ జైస్వాల్‌ను తప్పించాలనుకుంటే రుతురాజ్ గైక్వాడ్‌ను ఓపెనర్‌గా ఆడించాల్సి ఉంటుంది. ఆ సాహసం గంభీర్ చేయకపోవచ్చు. ఇప్పటికే బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి రెండు వన్డేల్లో సుందర్ అంచనాలను అందుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషించాల్సి ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ సత్తా చాటాలి. రెండో వన్డేలో విఫలమైన భారత పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా , ప్రసిధ్ కృష్ణ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాలి. అప్పుడే భారత్‌కు విజయం సాధ్యమవుతుంది. బెంచ్ ప్లేయర్లు ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, తిలక్ వర్మలకు నిరాశే ఎదురవ్వనుంది. ఇక విశాఖపట్నంలో వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. టీమ్ ఇండియా ఈ మైదానంలో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌లలో భారత జట్టు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు. స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌లో అత్యధిక స్కోర్లు భారత్ జట్టువే. డిసెంబర్ 18, 2019న భారత్ వెస్టిండీస్‌పై 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. అదేవిధంగా, ఏప్రిల్ 5, 2005న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసింది. రెండు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు విజయం సాధించింది. అత్యల్ప స్కోరు రికార్డు న్యూజిలాండ్‌పై ఉంది. అక్టోబర్ 29, 2016న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 79 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో అత్యల్ప స్కోరు భారత్‌ది. మార్చి 19, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 117 పరుగులకు ఆలౌట్ అయింది. పరుగుల తేడాతో అతిపెద్ద విజయాన్ని భారత్ 2016లో న్యూజిలాండ్‌పై నమోదు చేసింది. భారత జట్టు 190 పరుగుల తేడాతో గెలిచింది. వికెట్ల తేడాతో అతిపెద్ద విజయం ఆస్ట్రేలియా పేరున ఉంది. ఆస్ట్రేలియా 2023లో భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. తుది జట్టు(అంచనా)రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్/నితీష్ కుమార్ రెడ్డి/, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్



# కోహ్లీ, రోహిత్‌తో పెట్టుకోవద్దు

● గంభీర్‌ను హెచ్చరించిన మాజీ కోచ్ రవిశాస్త్రి




టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో పెట్టుకోవద్దని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను మాజీ కోచ్ రవిశాస్త్రి హెచ్చరించాడు. వ్యక్తిగత అజెండాతో వారిని ఇబ్బంది పెట్టడమంటే కొరివితో తల గోక్కోవడమేనని తెలిపాడు. వాళ్లకు చిర్రెత్తుకొస్తే అందరూ దెబ్బతింటారని వార్నింగ్ ఇచ్చాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కానీ మరో రెండేళ్ల వరకు జట్టులో కొనసాగుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో రోహిత్, కోహ్లీకి పడటం లేదనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రవిశాస్త్రి మాట్లాడుతూ.. గంభీర్‌ను హెచ్చరించాడు.'ఆటలో కోహ్లీ, రోహిత్ తాతలు. వైట్‌బాల్ ఫార్మాట్ దిగ్గజాలు. వాళ్లను అనవసరంగా కెలకొద్దు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చిందంటే అందరూ దెబ్బతింటారు. అనుభవాన్ని అంగట్లో కొనుక్కోలేం. ఒకరు ఛేజింగ్ కింగ్ అయితే.. మరొకరు మూడు వన్డే డబుల్ సెంచరీలు సాధించాడు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై విమర్శలు గుప్పించాడు. వారి పేర్లను నేరుగా ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. కెరీర్‌లో పెద్దగా సాధించని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరమని భజ్జీ అభిప్రాయపడ్డాడు. 'ఏం సాధించని కొందరు ఆటగాళ్ల కెరీర్‌లను శాసిస్తుంటారు. నా విషయంలోనూ ఇలా జరిగింది. నా సహచరుల్లో చాలా మందికి ఇలా జరిగింది. చాలా దురదృష్టకరం. దీని గురించి ఎప్పుడూ ఎవరం మాట్లాడం. చర్చించం. విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడు మెరుగైన ప్రదర్శన చేస్తుంటే చాలా సంతోషంగా ఉంది.

# షమీ, వరుణ్ చక్రవర్తిని ఎందుకు పక్కన పెట్టారు

## మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశ్న



మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ బుధవారం రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో సమష్టిగా విఫలమైన భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 358 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఈ పరాజయంపై మాట్లాడిన హర్భజన్ సింగ్.. బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై దృష్టిసారించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు.'ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా లేకపోయినా మహమ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. బుమ్రా ఆడని మ్యాచ్‌లను కూడా భారత్ గెలిచింది. కానీ వన్డేలు, టీ20ల్లో మాత్రం ఫలితం భిన్నంగా ఉంటుంది. ఈ ఫార్మాట్లలో కూడా బుమ్రాకు ప్రత్యామ్నాయ బౌలర్లను కనుగొనాలి. అది స్పిన్నర్ అయినా పేసర్ అయినా వికెట్లు తీయగల బౌలర్‌ను గుర్తించాలి. ఇప్పటికే జట్టులో కుల్దీప్ యాదవ్ స్పిన్నర్‌గా ఉన్నాడు. అతనికి తోడుగా వరుణ్ చక్రవర్తిని కూడా జట్టులోకి తీసుకురావాలి. అతను ఇప్పటికే టీ20ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కాబట్టి వన్డేల్లో కూడా అవకాశం ఇవ్వాలి. మహమ్మద్ షమీని ఎందుకు పక్కనపెట్టారో నాకు అర్థం కావడం లేదు. ప్రసిధ్ కృష్ణ జట్టులో ఉన్నాడు. అతను మెరుగైన బౌలర్. కానీ అతను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఎంతో మంది మంచి బౌలర్లు ఉన్నారు. బుమ్రా లేకుంటే టీమిండియా బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకున్నా మ్యాచ్‌లను గెలిపించగల బౌలర్లను జట్టులోకి తీసుకురావాలి. వర్క్‌లోడ్‌లో భాగంగా బుమ్రా వన్డేలు ఆడటం లేదు. మరోవైపు మహమ్మద్ షమీకి అవకాశాలు ఇవ్వడం లేదు. అతను ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతున్నాడు. భారత్ 358 పరుగులు చేసినా ఓడిపోవడం తీవ్రంగా నిరాశపరిచింది. వికెట్లు తీయడానికి భారత్ ఒక మార్గాన్ని కనుగొనాలి. సొంతగడ్డపై టెస్ట్, వన్డే సిరీస్‌లు చేజార్చుకోకూడదు. ఈ వన్డే సిరీస్ కూడా ఓడిపోతే అభిమానుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఎట్టి పరిస్థితుల్లో మూడో వన్డేలో భారత్ విజయం సాధించాలి.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

## భారీ రికార్డుకు అడుగుదూరంలో

# రోహిత్ శర్మ




టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భారీ రికార్డుకు అడుగుదూరంలో ఉన్నాడు. అతడు శనివారం విశాఖ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌లో 27 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకుంటాడు. ఈ ఘనత సాధించిన నాలుగో భారత ప్లేయర్‌గా రికార్డులకు ఎక్కుతాడు.ఇప్పటివరకూ భారత్ తరపున సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్‌లు మాత్రమే అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు.రోహిత్ శర్మ ఇప్పటి వరకు 504 అంతర్జాతీయ మ్యాచ్‌లు (67 టెస్టులు, 278 వన్డేలు, 159 టీ20లు)ఆడాడు. 19,973 పరుగులు (టెస్టుల్లో 4301, వన్డేల్లో 11441, టీ20ల్లో 4231) సాధించాడు. మొత్తంగా 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు అతడి ఖాతాలో ఉన్నాయి. మరోవైపు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతానికి 1-1తో సమంగా ఉంది. రాంచీ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించగా.. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో విశాఖ వేదికగా జరిగే మూడో వన్డే మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తారో వారే 2-1తో తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంటారు.



## పోలీస్ కమిషనర్‌గా

# రిచా ఘోష్

మహిళల వన్డే ప్రపంచకప్ విజేత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విధ్వంసకర వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం.. సిలిగురి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ)గా నియమించింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టింది. వెస్ట్ బెంగాల్ డీజీపీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శ్రీ రాజీవ్ కుమార్(ఐపీఎస్) చేతుల మీదుగా రిచా ఘోష్ బాధ్యతలు స్వీకరించింది. పోలీస్ డ్రెస్‌లో రిచా ఘోష్ డీజీపీని కలవగా.. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ పోలీస్ విభాగం పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. లేడీ సింగం రిచా ఘోష్ అని ఫ్యాన్స్ ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. క్రికెటర్ నుంచి పోలీస్ అధికారిగా నియామకమైన రిచా ఘోష్ జీవిత ప్రయాణానికి సంబంధించిన వీడియోను కూడా వెస్ట్ బెంగాల్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత జట్టు విజేతగా నిలవడంలో 22 ఏళ్ల రిచా ఘోష్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.



# సైక్ సిద్దార్థ నుంచి సాంగ్ విడుదల




శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్ రాయగా.. జెస్సీ గిఫ్ట్ ఆలపించారు.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

### త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుందన్న దగ్గుబాటి




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పుష్ప-2 విడుదలకు ఏడాది

### ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్ -విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల



కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# ప్రతీ ఏటా జపాన్‌కు వస్తా...

### అభిమానులకు ప్రభాస్ హామీ



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జపాన్‌లో సందడి చేశారు. ఎస్ఎస్ రాజమౌళి అద్భుత సృష్టి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ నెల 12న ఈ సినిమా జపాన్‌లో విడుదల కానున్న నేపథ్యంలో ఈ స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆ దేశానికి వెళ్లిన ప్రభాస్, అక్కడి అభిమానులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. తన వినయంతో, ఆప్యాయతతో అందరి మనసులు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి ప్రభాస్ మాట్లాడారు. "మీ ప్రేమకు ధన్యవాదాలు. బాహుబలి తర్వాత రాజమౌళి, శోభు, లక్ష్మి అందరూ మీ గురించి చాలా గొప్పగా చెప్పారు. మీరు చాలా మంచి అభిమానులని, ఎమోషనల్ పీపుల్ అని అనేవారు. గడిచిన 10 ఏళ్లుగా జపాన్ గురించి వింటూనే ఉన్నాను. ఎట్టకేలకు మిమ్మల్ని చూశాను. థ్యాంక్యూ" అని అన్నారు.

"జపాన్‌కు వచ్చి మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనేది నా కల. అది ఇప్పుడు నెరవేరింది. లక్ష్మి గారిలాగే నేను కూడా ప్రతీ ఏటా ఇక్కడికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని ఆశిస్తున్నాను" అని అభిమానులతో డార్లింగ్ అన్నారు. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే భాగంగా ఈ స్పెషల్ ఎడిషన్‌ను రూపొందించారు. ప్రభాస్ రాకతో భారతీయ సినిమాకు, జపాన్ ప్రేక్షకులకు మధ్య బంధం మరింత బలపడింది.

# చిన్నప్పుడు దేవుడితో గొడవపడేదాన్నని

### - భాగ్యశ్రీ

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు."నాకు గుర్తుంది.. చిన్నప్పుడు జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా నేను చేసే మొదటి పని దేవుడితో గొడవపడటమే. ఆయనే నా తండ్రి అన్నట్లు ప్రతీసారి ప్రశ్నించేదాన్ని. కానీ ఇప్పుడు నేను ఓ దశకు చేరుకున్నాను. నాకేది మంచిదో ఆయనకు కచ్చితంగా తెలుసని ఇప్పుడు నేను నమ్ముతున్నాను" అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కెరీర్ పరంగా మంచి విజయాలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇటీవల భాగ్యశ్రీ నటించిన 'కాంత', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన పీరియడ్ డ్రామా 'కాంత'లో ఆమె పోషించిన కుమారి పాత్రకు విశేషమైన స్పందన లభించింది. ఈ సినిమా విజయంపై ఆమె మాట్లాడుతూ, కష్టపడితే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు.నటుడు రానా దగ్గుబాటిని తన గురువుగా అభివర్ణిస్తూ, "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నిజమైన స్నేహితుడు, మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో మీరు నా గురువుగా ఉండటం నా అదృష్టం. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని తెలిపారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajjullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com